https: epaper.
prabhathasamacharam.com

# ప్రభాత సమాచారం

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్


■ బుధవారం | 26 నవంబర్ 2025 | ■ 15 పేజీలు



13

## పత్తి మీద సాము

■ పత్తి రైతుపై మరో పిడుగు ■ పత్తి 'మద్దతు'లో కోత ■ క్వింటాలుకు రూ.50 తగ్గిస్తూ సీసీఐ నిర్ణయం
■ రేపటి నుంచి అమలులోకి ■ ఆందోళనలో పత్తి రైతులు




# మోగింది నగారా

■ ఎన్నికల నోటిఫికేషన్ షెడ్యూల్ విడుదల
■ మూడు విడతల్లో పోలింగ్ నిర్వహణ
■ డిసెంబర్ 11,14,17 తేదీల్లో ఎన్నికలు
■ ఉ॥7 నుంచి మధ్యాహ్నం వరకు పోలింగ్
■ అదే రోజు మధ్యాహ్నం కౌటింగ్, ఫలితాలు
■ నాలుగు రోజుల తేడాతో 2,3 దశల్లో..
■ అమలులోకి వచ్చిన ఎన్నికల కోడ్
■ పల్లెల్లో మొదలైన ఎన్నికల సందడి..
■ మహిళలు, యువతను ఆకర్షించేందుకు ఎత్తుకు పైఎత్తులు మొదులు

వివరాలు 11లో

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

ఎన్నాళ్లో వేచిన ఉదయం.. అన్నట్టుగా అనిపించింది. అబ్బబ్బబ్బా... ఇగొచ్చే.., అగొచ్చే.., రేపొచ్చే.., మాపొచ్చే.. అన్నట్టుగా ఊరించిన ఉత్సాహం ఇన్నాళ్లకొచ్చె. నీరుకారుస్తూ... ఊరిస్తూ... వాయిదాల మీద వాయిదాలు పడ్తూ., వాళ్లు అడ్డుకుంటున్నారని వీళ్లు., వీళ్లతోనే ఇదంతా జరుగుతోందని వాళ్లు దుమ్మెత్తిపోస్తూ స్థానికాన్ని శానాదూరం జేసిన పాలకుల తీరుతో విసిగిపోయిన జనాలకు ఇవాళ కొంచెం నిమ్మలమైంది. విధివిధానాల విడుదలతో హమ్మయ్యా.. లోకల్ బాడీ ఎలక్షన్లకు ఇగ ముహూర్తం కుదిరిందిపో అంటూ సంబురపడుతున్నారు. రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ మంగళవారం సాయంత్రం ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో లైన్ క్లియరయింది. రిజర్వేషన్ల ఖరారులో కాస్త అసంతృప్తిగా ఉన్నప్పటికీ మొత్తానికైతే రానైతే వచ్చింది అంతకన్న ఇంకేం కావాలని ఔత్సాహికులు ఏర్పాట్లలో నిమగ్నమవుతున్నారు. మూడు విడతలుగా జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇటు యంత్రాంగం ఏర్పాట్లను సమీక్షిస్తూ సాగుతుండగా, గ్రామసీమలో 'కదన కసరత్తు' సీనరీలు కార్యరూపం దాల్చుతున్నాయి. ఇక ఎన్నికల కోడ్ కూడా అమలులోకి వచ్చింది.

### సందడే.. సందడి..!

ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో గ్రామాల్లో ఎన్నికల పండుగ మొదలైంది. ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమైన ఆశావహులు, రిజర్వేషన్లు అనుకూలంగా వచ్చిన గ్రామాల్లో ఇప్పటికే ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనుల్లో నిమగ్నమయ్యారు. ప్రధాన పార్టీలన్నీ పంచాయతీ ఎన్నికలపైనే దృష్టి సారించాయి.. ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు ఇప్పటికే నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహిస్తూ దిశానిర్దేశం చేస్తున్నారు. పార్టీ మద్దతు పలికిన అభ్యర్థిని గెలిపించాలని పిలుపునిస్తున్నారు.




## అంగన్‌వాడీల పాత్ర కీలకం

■ ఐసీడీఎస్ నిర్వీర్యానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు
■ సీఐటీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి సింధు ■ సీఐటీయూ రాష్ట్ర మహాసభలు..

గ్రామీణ ప్రాంతాల్లో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందించి మాతశిశు మరణాలను తగ్గించడంలో కీలక పాత్ర పోశిస్తున్న ఐసీడీఎస్ వ్యవస్థను నిర్వీర్యం చేసేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని సీఐటీయూ అనుబంధ అంగన్‌వాడీ యూనియన్ ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి ఏఆర్ సింధు ఆరోపించారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఐదవ రాష్ట్ర మహాసభలను నిర్వహించారు.

### ప్రసవంలో విషాదం

## తల్లి, శిశువు మృతి

■ రోడ్డు సౌకర్యం లేక..
ఫోన్ సిగ్నల్ సరిగ్గా లేక..
■ కవలలకు జన్మనిచ్చి..
పురిటిలోనే తల్లి, శిశువు మృతి
■ ఉట్నూర్‌లో ఆలస్యంగా
వెలుగులోకి వచ్చిన ఘటన
■ ఘటనపై అధికారుల విచారణ



8

3



## సింగరేణిలో సోలార్ స్టోరేజీ సిస్టమ్

■ తొలి సోలార్ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్
■ వినూత్న ఆవిష్కరణకు సింగరేణి శ్రీకారం
■ మందమర్రి సోలార్ ప్లాంట్‌లో ఉత్పత్తి
■ పైలెట్ ప్రాజెక్ట్‌గా మందమర్రి ఏరియాలోని 28 మెగావాట్ల సోలార్ ప్లాంట్
■ వివరాలు వెల్లడించిన సీఎండీ బలరామ్

సింగరేణిలో మొట్ట మొదటి సారిగా సోలార్ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ఏర్పాటుకు మందమర్రిలో బీజం పడింది. పగటిపూట సోలార్‌లో జరిగే విద్యుత్ ఉత్పత్తిలో వినియోగించబడని విద్యుత్‌ను ఉచితంగా గ్రిడ్‌కు సరఫరా చేయకుండా బ్యాటరీలో నిలువ చేసుకొని అవసరమైనప్పుడు వాడుకునే అవకాశం కలిగించే బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌ను రాష్ట్రంలోనే తొలిసారిగా సింగరేణిలోని మందమర్రిలో ప్రారంభించనున్నారు.



### ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా

## అధికారులు పనిచేయాలి


■ అధికారులు సమన్వయంతో పని చేయాలి
■ గ్రామాల అభివృద్ధి దిశగా ప్రభుత్వం కృషి
■ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

### ఈ ప్రిన్సిపాల్ మాకొద్దంటూ

## రోడ్డెక్కిన విద్యార్థులు

■ చంపేస్తానంటూ బెదిరిస్తున్నారు..
■ స్టేషన్‌కు తరలించి కౌన్సెలింగ్ ఇచ్చిన పోలీసులు
■ ఇచ్చోడ మండల కేంద్రంలో ఘటన..






# రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

- మహిళల అభివృద్ధి - సమాజ అభివృద్ధి
- మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**లక్షెట్టిపేట, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే సమాజం అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వడ్డీ లేని రుణాల పంపిణీ పథకంలో భాగంగా మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్, మండలాల తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో కలిసి లబ్ధిదారులకు వడ్డీ లేని రుణాల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల అభివృద్ధి లక్ష్యంగా అనేక పథకాలను అమలు చేస్తుందని, ఇందులో భాగంగా మహిళల ఆర్థిక అభివృద్ధికి వడ్డీ లేని రుణాలను అందిస్తుందని తెలిపారు. మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళను కుటుంబ పెద్దగా గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా కోళ్ళ పెంపకం, డైరీ ఫార్మ్, క్యాంటీన్ ఇతర వ్యాపార రంగాలలో మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో స్వయం సహాయక సంఘాలను భాగస్వామ్యం చేయడం జరిగిందని, మందమర్రి మండలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటుతో పాటు మిగతా ప్రాంతాలలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, దండేపల్లి మండలంలో మహిళల నిర్వహణలో సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని, మంచిర్యాల నియోజకవర్గ పరిధిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకెపి ఆధ్వర్యంలో మహిళలకు కేటాయించడం జరిగిందని తెలిపారు. అనంతరం మంచిర్యాల నియోజకవర్గంలోని 1 వేయి 618 స్వయం సహాయక సంఘాలకు 1 కోటి 43 లక్షల 61 వేల రూపాయల వడ్డీ లేని రుణాల పంపిణీ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, మహిళా సమాఖ్య ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, మహిళలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుడిగా మారిన ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మట్



**ఉట్నూర్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)** ఐటీడీఏ ఇంచార్జీ పీఓ యువరాజ్ మర్మట్ ఉపాధ్యాయుడిగా మారాడు. ఆశ్రమ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు స్వయంగా ఉపాధ్యాయులనీ మారి పాఠాలను బోధించాడు. మంగళవారం ఐటీడీఏ ఇంచార్జ్ పీఓ యువరాజ్ మర్మట్ మండలంలోని లక్షటిపేట, ఏందా గ్రామాల్లోని ఆశ్రమ పాఠశాలలను ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులను వడ్డించే భోజనాన్ని పరిశీలించారు. అన్ని తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. బోధన విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలనీ పీఓ సిబ్బందిని ఆదేశించారు. విద్యారంగ బలోపేతం దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతి రోజు మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని, విద్యార్థులకు అవసరమైన ఐరన్, సివిటమిన్ టాబ్లెట్లను అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలన్నారు. దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, వసతి గృహ పరిసరాలలో నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. చలి తీవ్రత ఎక్కువ ఉండడం వలన విద్యార్థులకు ఉదయం స్నానానికి వేడి నీళ్లు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండే విధంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.



# అక్రమ కట్టడాలపై బల్దియా కొరడా

**ఆసిఫాబాద్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో మంగళవారం రెండు అక్రమ కట్టడాలను జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు సీజ్ చేశారు. గత ఏడాది టీఆర్ నగర్‌లో నాలా ఆక్రమణను గుర్తించిన రెవెన్యూ అధికారులు సదరు వ్యక్తికి పలుమార్లు నోటీసులు జారీ చేసినా స్పందించకపోవడంతో, పోలీసుల బందోబస్తులో జేసీబీ సాయంతో ఆక్రమణను తొలగించారు.

**అనుమతులు లేకుండా నిర్మాణాలు...**

అదే సమయంలో బీడీపీపీ ప్రభుత్వ భూముల్లో కూడా ఎలాంటి అనుమతులు లేకుండా మరో ఇద్దరు వ్యక్తులు కట్టడాలు నిర్మిస్తున్నట్లు రెవెన్యూ, మున్సిపల్ అధికారులు గుర్తించారు. వారికి చాలాసార్లు పనులు నిలిపివేయాలని నోటీసులు ఇచ్చినా, ఆదేశాలను పట్టించుకోకుండా రెండు అంతస్తుల భవనాలను నిర్మాణం కొనసాగించారు. ఇచ్చిన గడువులోపు నిర్మాణాలను తొలగించాలని, లేదంటే అధికారులు స్వయంగా చర్యలు తీసుకుంటామని అప్పట్లో ఆర్డీవో లోకేశ్వర్‌రావు హెచ్చరించినా, అక్రమార్కులు పట్టించుకోకపోవడంతో చివరకు టాస్క్‌ఫోర్స్ జోక్యం చేసుకుంది.

**సీజ్ చేసిన అధికార యంత్రాంగం...**

స్థానికులు అక్రమ నిర్మాణాలపై టాస్క్‌ఫోర్స్ అధికారులకు ఫిర్యాదు చేయడంతో, మంగళవారం మధ్యాహ్నం ఆర్డీవో లోకేశ్వర్‌రావు ఆధ్వర్యంలో అధికారులు వంగాల శశి, వడ్డేపల్లి హరిష్‌ల ఇళ్లను తాళాలు వేసి సీజ్ చేశారు. తెలంగాణ పురపాలక సంఘం చట్టం-2019లోని సెక్షన్ 181(1) ప్రకారం ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. తదుపరి ఆదేశాలు వచ్చేవరకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టొద్దని హెచ్చరించడంతో ఆక్రమణదారుల్లో భయాందోళన మొదలైంది. అక్రమ కట్టడాలపై అధికారుల పదునైన చర్యలను ప్రజా సంఘాల నాయకులు స్వాగతించారు. ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవకుండా పూర్తిస్థాయి విచారణ జరిపి, అన్ని అక్రమ కట్టడాలను కూల్చాలని వారు డిమాండ్ చేస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ గజానంద్, సీఐ బాలాజీ వరప్రసాద్, తహసీల్దార్ రియాజ్ అలీ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ చీరల పంపిణీ

**బెజ్జూర్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)** బెజ్జూర్ మండలంలోని సలగుపల్లి గ్రామపంచాయతీ ప్రాంగణంలో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఐకెపి కార్యాలయ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు 18 సంవత్సరాలు నిండిన మహిళలకు ఆధార్ కార్డు అనుసంధానంతో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ పథకం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ప్రారంభించినట్లు వారు తెలిపారు.



# సర్పంచ్ ఎన్నికలకు బీజేపీ సిద్ధం

## బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ రావు



**లక్షెట్టిపేట, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)** రాబోయే సర్పంచ్ ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెరబెల్లి రఘునాథ రావు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని ఎస్ ఆర్ ఫంక్షన్ హాలులో లక్షెట్టిపేట, దండేపల్లి, హాజీపూర్ మండలాల కార్యకర్తలతో నిర్వహించిన ఎన్నికల సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ తో కలిసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు రాజ్యాంగా బద్ధంగా అమలు కావాల్సిన రిజర్వేషన్లను అమలు చేయకుండా బీసీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసం చేస్తోందని విమర్శించారు. జిల్లాలో మొత్తం 306 సర్పంచ్ స్థానాలు ఉంటే బీసీలకు కేవలం 23 స్థానాలు అంటే కేవలం 7.5 శాతం మాత్రమే కేటాయించడం బీసీలను అవమానించడమేనన్నారు. బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు అందరు ఏకమై తగిన గుణపాఠం చెబుతారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు బీజేపీ పార్టీ సిద్ధంగా ఉందని ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన బీజేపీ పార్టీ అభ్యర్థుల గెలుపు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సత్తన్న, నరేష్ జైన్, ఎనగందుల కృష్ణమూర్తి, వెంకటేశ్వర్, కమలాకర్ రావు, పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇండ్లు.. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హామీ

**నేరడిగొండ, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)** నేరడిగొండ మండలంలోని రాజురా గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ, ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి 54 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. అదేవిధంగా మండల మహిళ సంఘాలకు రూ. 3,03,00,000/ల వడ్డీ లేని రుణాల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా కృషి చేస్తానని అన్నారు. అనంతరం పాశతాండ గ్రామం లో పాలియ బచన్ సింగ్ కి మంజూరు అయిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





# సింగరేణిలో సోలార్ స్టోరేజీ సిస్టమ్

- రాష్ట్రంలోనే తొలి సోలార్ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్
- మరో వినూత్న ఆవిష్కరణకు సింగరేణి శ్రీకారం
- మందమర్రి సోలార్ ప్లాంట్‌లో పగటిపూట ఉత్పత్తి
- పైలెట్ ప్రాజెక్ట్‌గా మందమర్రి ఏరియాలోని 28 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ఎంపిక..
- పగటిపూట ఉత్పత్తి, వినియోగం..
- మిగిలిన సోలార్ విద్యుత్ బ్యాటరీలో నిలువ
- వివరాలు వెల్లడించిన సీండీ ఎన్.బలరామ్

**మంచిర్యాల, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**

సింగరేణిలో మొట్ట మొదటి సారిగా సోలార్ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ఏర్పాటుకు మందమర్రిలో బీజం పడింది. పగటిపూట సోలార్‌లో జరిగే విద్యుత్ ఉత్పత్తిలో వినియోగించబ డని విద్యుత్‌ను ఉచితంగా గ్రిడ్‌కు సరఫరా చేయకుండా బ్యాటరీలో నిలువ చేసుకొని అవసరమైనప్పుడు వాడుకునే అవకాశం కలిగించే బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ను రాష్ట్రంలోనే తొలిసారిగా సింగరేణిలోనీ మందమర్రిలో ప్రారంభించనున్నారు. పునరుత్పాదక విద్యుత్తు పెంపుదల కోసం ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, చైర్మన్ బలరాం నాయక్ విశేషమైన కృషి భాగంలో సింగరేణి కాలరీస్ కంపెనీ ఆధ్వర్యంలో మందమర్రి ఏరియాలో ఉన్నా 28 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ కు అనుబంధంగా ఈ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ (బీఈఎస్-ఎస్) ను ఇటీవల ఏర్పాటు చేశారన్నారు .ఇది ఒక మెగావాట్ సామర్థ్యం కలిగిన ప్రయోగాత్మక ప్లాంట్. దీనిని రెండు మూడు రోజుల్లో ఈ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌ను ప్రారంభించేందుకు ఏర్పాట్లు కూడా పూర్తయ్యాయి.

**బీఈఎస్ఎస్ ఎందుకు వీటి ఉపయోగం ఏమిటి?**

రాష్ట్ర ప్రభుత్వం సౌర విద్యుత్తుకు అందిస్తున్న ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకొని సింగరేణితో సహా పలు రాష్ట్ర సంస్థలు సోలార్ విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నాయి. సింగరేణి సంస్థ ఇప్పటికే తన ఏరియాల్లో 245.5 మెగావాట్ల సామర్థ్యం గల



సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసింది. ఇవి సమర్థంగా పని చేస్తూ విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాయి. ఈ విధంగా ఉత్పత్తి చేసే విద్యుత్తును తెలంగాణ ట్రాన్స్ కో గ్రిడ్ ద్వారా అనుసంధానం చేసి సరఫరా చేస్తున్నారు. అయితే సింగరేణిలో డిమాండ్ లేని సమయాల్లో ఉత్పత్తి అవుతున్న సోలార్ విద్యుత్‌ను గ్రిడ్‌కు ఉచితంగా సరఫరా చేయడం జరుగుతోంది. ఇలా మిగిలిపోయిన సోలార్ విద్యుత్తును పూర్తిగా సద్వినియోగం చేసుకోవడానికి బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ఉపయోగపడుతుంది. మందమర్రిలో సింగరేణి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 1 మెగావాట్ బ్యాటరీ ఎనర్జీ సిస్టమ్ ఒక తొలి అడుగుగా భావించవచ్చు. సుమారు 2.73 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్ వలన సింగరేణి సంస్థ ఏడాదికి సుమారుగా వినియోగించబడని 9.1 లక్షల యూనిట్ల సోలార్ విద్యుత్తును సద్వినియోగం చేసుకుంటూ 70 లక్షల రూపాయల వరకు ఆదా చేసుకునే అవకాశం ఏర్పడుతుంది. రాష్ట్రంలో అనేక సోలార్ విద్యుత్తు ప్లాంట్లు ఉన్నప్పటికీ తొలిసారిగా బీఈఎస్ఎస్ ఏర్పాటు చేసే అవకాశం సింగరేణి సంస్థకి కల్పించారని మందమర్రి జీఎం కార్యాలయ సిబ్బంది అన్నారు. ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో సింగరేణి వ్యాప్తంగా అనువైన చోట్ల ఈ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

# ప్రాచీన విగ్రహాలు మరియు ఆలయాలు గుర్తించి మరీ వెళ్తున్నారు





**వారి ఐక్యత సేవా సమితి బృందం ఆధ్వర్యంలో..**

**లోకేశ్వరం, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**

లోకేశ్వరం మండలంలోని కనకాపూర్ గ్రామంలో అతి ప్రాచీన. పాండ్రి హనుమాన్ కీ ఐక్య సేవా సమితి బృందం ఆధ్వర్యంలో చుట్టూ ఉన్న ముళ్ళు పొదలని తొలగించి ఆంజనేయ స్వామికి నీళ్లతో అభిషేకించి ఆంజనేయ స్వామికి చందనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి ఐక్యత సేవ సమితి బృందం ఆధ్వర్యంలో ఆలయాలను గుర్తించడం అంటే అంత సులువు కాదు అది అతి ప్రాచీ నాకు ఆలయాలను గుర్తించి మరీ వెళ్లి ఆలయాలను శుభ్రం చేయుట విగ్రహాలని గుర్తించుట చేస్తున్న సేవకు అభినందనీయం అని చెప్పవచ్చు ప్రతి గ్రామంలోనూ ఏదో ఒక గుర్తింపు ఉంటుంది ప్రాచీన కానీ ఎవరు గుర్తించరు. ఐక్యత సేవ సమితి బృందం ఆధ్వర్యంలో ఉన్న వెళ్లి ప్రాచీన దేవాలయాలు విగ్రహాలను గుర్తిస్తుంది చెప్పుకోవచ్చు ఐక్యత సేవా సమితి బృందం ఆధ్వర్యంలో స్వయంగా వెళ్లిఆవు వానరులు చనిపోతే అంత్యక్రియలు నిర్వహించడం వీరి స్పెషాలిటీ అని చెప్పుకోవచ్చు.



## పేదల కంటి చూపునకు

# పోలీసుల ఆరాటం వెలుగు నింపుతుంది

## మంచిర్యాల డీసీపీ భాస్కర్

**వేమనపల్లి, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**

వేమనపల్లి మండలంలోని నిరుపేద ప్రజలకు కంటి చూపుకి అందించేందుకు పోలీసులు ఆరాటం వారి జీవితాల్లో వెలుగులు నింపుతుందని డీసీపీ భాస్కర్ పేర్కొన్నారు. మండల పరిధిలోని ఆశ్రమ పాఠశాలలో చెన్నూరు రూరల్ సీఐ బన్సీలాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా మంచిర్యాల డీసీపీ భాస్కర్, ఏసీపీ వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని మారుమూల ప్రాంత నిరుపేద ప్రజలు కంటి చూపు సరిగ్గా లేకపోవడం ఇబ్బందులు పడుతున్నారని.. పోలీసులు మీకోసం కార్యక్రమంలో పేద ప్రజల పోలీసులు సేవా దృక్పథంతోనే మంచిర్యాలలోని పవన్ ఆప్టికల్స్ సహాయంతో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మండలంలోని 150 మంది నిరుపేదలకు కంటివైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా కంటి అద్దాలను, మందులను పంపిణీ చేసారు. 64 మందికి కంటి ఆపరేషన్ అవసరం ఉండటంతో వారికి త్వరలోనే ఆపరేషన్ పోలీసుల ఆధ్వర్యంలో ఉచితంగా చేయిస్తామని తెలిపారు. వృద్ధులకు ఉచితంగా దుప్పట్లను పంపిణీ చేశారు. నిరుపేద వృద్ధులకు శీతాకాలం కావడంతో వారికి ఉచితంగా దుప్పట్లను పంపిణీ చేశారు ఒకప్పుడు ఈ ప్రాంతం మావోయిస్టు ప్రాంతంగా ఉండేదని నేడు ప్రశాంత వాతావరణంలో ప్రజలు జీవిస్తున్నారని పోలీసులు మీకోసం 24 గంటల పాటు పనిచేస్తున్నారని ఎవరికైనా ఏదైనా సమస్య ఉంటే నేరుగా పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు ఉన్నది ప్రజా సమస్యలు పరిష్కారం కోసమేనని అన్నారు ప్రజలకు కంటి వైద్య పరీక్షలను జరిగే తీరును పోలీసు ఉన్నతాధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, వేమనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతిష్టలు పెంచేలా విధుల నిర్వహణ చేపట్టాలి







- సమాజ భద్రతలో నేర నియంత్రణ ముఖ్యమైనది
- విధుల్లో నిజాయితీ, క్రమశిక్షణ పాటించాలి
- నేరాల నియంత్రణ, అక్రమరవాణాపై దృష్టి సారించాలి
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**

ప్రజలలో పోలీసు కీర్తి ప్రతిష్టలు పెంచే విధంగా విధులు నిర్వహణ చేపట్టాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన తెలిపారు. వార్షిక తనిఖీలలో భాగంగా ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ తనిఖీ నిర్వహించడం జరిగింది. మొదటగా పూల మొక్కతో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి మరియు వన్ టౌన్ సిఐ బి.సునీల్ కుమార్ జిల్లా ఎస్పీని సాదరంగా ఆహ్వానించారు. పరిసరాలను పరిశీలించి పరిశుభ్రతతో ఉంచుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న వాహనాలను పరిశీలించి వాటి స్థితిగతులపై విచారించారు. రిసెప్షన్ సెంటర్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ వార్డు పోలీస్ ఆఫీసర్ కు కేటాయించి విచారణ చేపట్టాలన్నారు. పట్టణంలో వార్డు పోలీస్ ఆఫీసర్ ప్రతిరోజు సంచరిస్తూ ఆసాంఘిక కార్యకలాపాల సమాచారాన్ని రాబట్టాలన్నారు. పోలీస్ స్టేషన్కు వచ్చే బాధ్యతల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, బాధితులకు తగ్గ న్యాయం చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ సిబ్బందిచే పరేడ్ నిర్వర్తించి పరేడ్ ద్వారా శారీరక మానసిక దృఢత్వం లభిస్తుందన్నారు. పోలీస్ స్టేషన్‌లో ఉన్న శివాలయం వద్ద పూజ కార్యక్రమాలు నిర్వహించారు. సిబ్బందితో మాట్లాడుతూ విధులలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని తెలిపారు. ప్రజలతో నీతి నిజాయతీతో నడుచుకోవాలని, విధులలో సమయపాలన, క్రమశిక్షణను అలవర్చుకోవాలని, పై అధికారి ఆదేశించిన ఆదేశాలను తుచా - తప్పకుండా పాటించాలని తెలిపారు. పట్టణంలో రాత్రి సమయాలలో ఓపెన్ డ్రింకింగ్ డ్రంక్ అండ్ డ్రైవ్ జరగకుండా పటిష్టమైన చర్యలను తీసుకోవాలన్నారు. గంజాయి లభ్యం కాకుండా, గంజాయి రహిత జిల్లాను సృష్టించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. గంజాయి పండించిన సేవించిన రవాణా చేసిన వ్యాపారం చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటూనే ఉండాలన్నారు. వర్టికల్ విధానం ద్వారా ఎవరికి కేటాయించిన విధులు వారు సక్రమంగా నిర్వర్తించాలన్నారు. పోలీసు పరువు ప్రతిష్టలకు భంగం వాటిల్లకుండా వీధుల నిర్వర్తన ఉండాలని, పోలీసు ను కించపరిచే విధంగా ప్రవర్తించిన వారిపై కఠినంగా వ్యవహరించాలన్నారు. విధులను ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి నగదు రివార్డులను ప్రశంస పత్రాలను అందజేసి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. గస్తీ నిర్వహిస్తున్న సమయంలో దొంగలను పట్టుకుంటూ, ఆర్థిక నేరాల అరికట్టడంలో డైల్ హండ్రెడ్ మరియు పెట్రో కార్ సిబ్బంది చురుకుగా విధులను నిర్వర్తించాలని అన్నారు.

# శాంతిఖని గనిని సందర్శించిన చీఫ్ విజిలెన్స్ అధికారి



**బెల్లంపల్లి, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)** మందమర్రి ఏరియాలో ఈడి(కోల్ మూమెంట్) చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్, బి.వెంకన్న, ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ కలిసి పర్యటించారు. ముందుగా మందమర్రి జి.ఎం కార్యాలయంలో ఏరియాలోని అన్ని విభాగాల హెచ్ఓడీలతో సమావేశం నిర్వహించారు, ఏరియా స్థితిగతులపై చర్చించారు, అనంతరం కే.కే ఓ.సి వ్యూపాయింట్ నుంచి పని స్థలాలు పరిశీలించారు. అనంతరం కేకే-1 సైడింగ్ పనుల పురోగతి గనిలోని వివిధ పని ప్రదేశాలను పరిశీలించారు. ఉత్పత్తి ఉత్పాదకత రవాణా వ్యవస్థ భద్రత చర్యలు వంటి అంశాలపై సంబంధిత అధికారు లకు పలు సూచనలు చేశారు. విధుల లక్ష్యం దిశగా మార్గదర్శకాలు అందించారు. చివరిగా శాంతి ఖని గనిని సందర్శించి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు, గనిలోకి దిగి పని ప్రదేశాలను పరిశీలించారు. అక్కడి నుంచి రామకృష్ణాపూర్‌కు వెళ్లారు. సిహెచ్‌పిని సందర్శించి అధికారులను దాని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జిఎం లలితేంద్రప్రసాద్, డీజీఎం పర్సనల్ అశోక్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పంచాయతీ రిజర్వేషన్‌లో బీసీలకు అన్యాయం

**నేరడిగొండ, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)** ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలో పంచాయతీ రిజర్వేషన్‌లో 32 స్థానాలకుగాను ఎస్టీలకు 18, ఎస్సీలకు 02, జనరల్ 12 స్థానాలు కేటాయించగా బీసీలకు ఒక్క స్థానాన్ని కూడా కేటాయించకుండా తీవ్ర అన్యాయం జరిగిందని మంగళవారం బీసీ నాయకులు మండిపడ్డారు. ఈ సందర్భంగా సాబ్లే సంతోష్ సింగ్ మాట్లాడుతూ ఇటీవల కేటాయించిన పంచాయతీ రిజర్వేషన్ లలో 23% రిజర్వేషన్ ప్రకారం గతంలో బీసీలకు మండలంలో 8 స్థానాలు కేటాయించగా, నేడు 42% అని చెప్పి ఒక్క స్థానం కూడా కేటాయించకుండా, ఉన్న స్థానాలను తీసివేశారని, ఇది బీసీల పట్ల జరుగుతున్న అన్యాయానికి నిదర్శనమన్నారు. నేరడిగొండ మండలంలోనే కాకుండా జిల్లాలోని బజార్ హత్నూర్, మావల, సాత్నాల, సోనాల, సిరికొండ మండలాల్లో కూడా ఒక్క గ్రామ పంచాయతీ కూడా బీసీలకు కేటాయించలేదన్నారు. రిజర్వేషన్ల అంశాన్ని పునః పరిశీలించి, సవరించాలని తమకు చట్టబద్ధంగా కేటాయించాల్సిన 23 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ సంఘాల నాయకులు సాబ్లే సంతోష్ సింగ్, దిలీప్, మనోజ్, భావ్‌సింగ్ ఉన్నారు.



## బాధితుడికి మెరుగైన వైద్యం అందించండి

**నేరడిగొండ, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)** మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్ తండ్రి గంగయ్య ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ అసెంబ్లీ ఇన్‌ఛార్జ్ ఆడే గజేందర్ బాధితుడిని మంగళవారం పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్‌ను కోరారు.

## ఎంపీ పట్ల ప్రోటోకాల్ పాటించడం లేదు



**మందమర్రి, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)** వంశీకృష్ణ పట్ల ప్రోటోకాల్‌ను పారదర్శకంగా పాటించకుండా పెద్దపల్లి జిల్లా అధికార యంత్రాంగం విస్మరిస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంగా నిర్వహించే ప్రభుత్వ కార్యక్రమాలలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పట్ల ప్రోటోకాల్‌ను పారదర్శకంగా పాటించకుండా పెద్దపల్లి జిల్లా అధికార యంత్రాంగం విస్మరిస్తుందని తెలుస్తోంది. మంగళవారం మందమర్రి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేశారు కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సొత్కు సుదర్శన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పైడి మల్ల నర్సింగ్. గతంలో జరిగిన కాళేశ్వరం పుష్కరాలు, మంచిర్యాల లో జరిగిన ప్రభుత్వ కార్యక్రమాలు అలాగే రామగుండం ఈఎస్ఐ ఆసుపత్రి స్థల పరిశీలనకు వచ్చిన సమయంలో కూడా ఎంపీ గడ్డం వంశీకృష్ణకి ప్రోటోకాల్ పాటించకుండా ప్రభుత్వ యంత్రాంగం అవమానించారని మండిపడ్డారు పట్టణ నేతలు. పార్లమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఎంపీ వంశీకృష్ణ పేరును చేర్చకుండా ప్రోటోకాల్ పాటించకూడదని ఎవరు చెప్పారో అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు నేతలు. ఎంపీ వంశీకృష్ణకు పెద్దపల్లి పార్లమెంట్ లో జరుగుతున్న అన్యాయం పై సీఎం రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీకి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో ఎర్ర రాజు, ఏదుకొల పవన్, ఎండీ ఇసాక్, సుద్దాల రాజ్ కుమార్, రాయబారపు కిరణ్, చిప్పకుర్తి శశిధర్, జావేద్ ఖాన్, మూదరపు శేఖర్, విజయ్, ఖలీల్, మహంతు రవి, మాసు సంతోష్, మాయా తిరుపతి, పోలు సంపత్, చోటు పాల్గొన్నారు.



## హైస్పీడ్ కారిడార్‌కి ఆప్షన్‌నే అమలు చేయాలి

**ఆసిఫాబాద్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)** హైదరాబాద్-నాగపూర్ ఆర్ఆర్ఆర్ హైస్పీడ్ కారిడార్‌లో ఆప్షన్-5ను ఖరారు చేయాలని మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ అన్నారు. జన్నారం- కవ్వాల్-లింగాపూర్-పంగిడి మాధుర-ఆసిఫాబాద్ మార్గం ప్రజలకు అత్యంత సౌకర్యవంతంగా అవుతుందని మంగళవారం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, కలెక్టర్ వెంకటేష్ దోత్రేలకు వినతిపత్రం అందజేశారు. రాథోడ్ రమేష్ మాట్లాడుతూ ప్రస్తుతం సూచించిన ఆప్షన్-1 వల్ల అత్యవసర పరిస్థితుల్లో 80-120 కి.మీ అదనంగా ప్రయాణించాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆప్షన్-5 అమల్లోకి వస్తే జిల్లా నుండి హైదరాబాద్‌కు ప్రయాణ సమయం 2-3 గంటలు తగ్గి, గిరిజన ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి కూడా దోహదం అవుతుందని పేర్కొన్నారు. కవ్వాల్ టైగర్ రిజర్వ్ గుండా వెళ్లే ప్రాంతంలో టన్నెల్ నిర్మాణం ద్వారా పర్యావరణానికి హాని లేకుండా ప్రాజెక్టును అమలు చేయవచ్చని ప్రజలు అభిప్రాయపడ్డారు.


## విద్యార్థులకు బ్యాగుల అందజేత



**కుభీర్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)** కుభీర్ మండలంలోని అంతర్నీ పాఠశాలలో చదివిన తన మనవడు నేవీలో ఉద్యోగం సాధించడంతో అతని నానమ్మ అంజనమ్మ మంగళవారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు బ్యాగులు పంపిణీ చేశారు. ఊరి పాఠశాలలో చదివిన తన మనవడు పూజేకర్ శ్రీకాంత్ అగ్నివీర్‌లో ఎంపికై భారత సైన్యంలో(నేవీ) పని చేస్తున్నారు. అతని సహకార మేరకు మంగళవారం పాఠశాల విద్యార్థులకు 6000 పుస్తకాలను అందించారు. తన వంతు సహాయంగా సుమారు 6,000 విలువైన పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, పెన్నులను విద్యార్థులకు అందజేశారు. పేద కుటుంబం నుండి వచ్చిన తన మన్నడు స్ఫూర్తిగా తీసుకొని, విద్యార్థులు లక్ష్యాలను ఏర్పరచుకుని బాగా చదివి, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని ఆమె ఆకాంక్షించారు. ప్రధానోపాధ్యాయులు సుభాష్, ఉపాధ్యాయులు నాగారావు, పోషకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పరామర్శ

**నిర్మల్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)** పట్టణంలోని గాంధీచౌక్‌లో రాజులదేవి శ్రీకాంత్‌కు రోడ్డు ప్రమాదంలో కాలు విరిగిందని తెలుసుకున్న మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట స్థానిక మాజీ కౌన్సిలర్ మేడారం ప్రదీప్, శ్రీకాంత్, బెజ్జరం ప్రదీప్, కర్నాల శ్రీనివాస్, మెలిగే సురేందర్, ఈశ్వర్, హరీష్ తదితరులు ఉన్నారు.





## ఇందిరమ్మ చీరల పంపిణీ

**సిర్పూర్ (యు), నవంబర్ 25 (ప్రభాత సమాచారం)** మండలంలోని పుల్లారా గ్రామంలో మహిళలకు ఇందిరమ్మ చీరలను మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు సుగుణ పంపిణీ చేశారు. జిల్లా అధ్యక్ష పదవి చేపట్టిన సందర్భంగా మొదటిసారి తన సొంత గ్రామానికి వచ్చిన సందర్భంగా గ్రామస్తులు డప్పులతో స్వాగతం పలికారు శాలువాలతో సన్మానించారు. అనంతరం ఇందిరమ్మ చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు కాంగ్రెస్ పార్టీ అప్పజెప్పిన బాధ్యతలను సక్రమంగా నెరవేరుస్తానని మండలంలోని అన్ని సమస్యలను పరిష్కరించడానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఎలాంటి సమస్యలను తన దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి యశ్వంతరావు, పార్టీ మండల అధ్యక్షులు శంకర్, మాజీ సర్పంచ్ కనక ప్రతిభ వెంకటేష్, సుద్దాల శ్రీను, శ్రీనివాస్, దేవిదాస్ రాము,ఆరిఫ్, మోతిరామ్, గ్రామస్తులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపితే చర్యలు

### సీఐ బాలాజీ వరప్రసాద్

**ఆసిఫాబాద్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)** నెంబర్ ప్లేట్‌లేని వాహనాలు నడిపితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు వాహనాన్ని సీజ్ చేస్తామని ఆసిఫాబాద్ సీఐ బాలాజీ వరప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ త్రిబుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్ తో పాటు నెంబర్ ప్లేట్ లేని వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణంలో ప్రతి రోజు వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ తనిఖీల్లో భాగంగానే సోమవారం రాత్రి నంబర్ ప్లేట్ లేని బైక్ ను పట్టుకొని సీజ్ చేసి అతనిపై కేసు నమోదు చేశామన్నారు. 2024లో అబ్కారీ శాఖ అధికారులు నిర్వహించిన వేలంపాటలో కొనుకున్న బైక్‌కు రిజిస్ట్రేషన్ చేయించకపోవడంతో అతని బైకను సీజ్ చేసినట్లు తెలిపారు. నంబర్ ప్లేట్ లేని వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.





# అన్ని వర్గాలకు సముచిత న్యాయం

- జిల్లాలో పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేద్దాం
- పార్టీ బలపరిచే అభ్యర్థులను గెలిపించాలి
- డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ

**జైనూర్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని అన్ని వర్గాలతో పాటు పార్టీ కార్యకర్తలకు సముచిత న్యాయం చేస్తామని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ అన్నారు. జిల్లా సరిహద్దులో గల మండలంలోని జంగాం ఘాట్ వద్ద మండల నాయకులు, కార్యకర్తలు ఆత్రం సగుణక్కకు మంగళవారం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సుగుణక్క హనుమాన్ ఆలయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాము నాయక్ తాండా (ఆశపెల్లి) నాయకులు, గ్రామస్థులు డీసీసీ అధ్యక్షురాలికి శాలువ కప్పి సన్మానించారు. అనంతరం జంగాం, ఉషేగాం, పొచంలొద్ది, మీదుగా పార్టీ కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ కూడలిలో నాయకులు, కార్యకర్తలు టపాసులు కాల్చారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు కుమరంభీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సుగుణక్క మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలను కలుపుకుని వెళుతూ జిల్లాలో పార్టీని బలోపేతం చేస్తామని చెప్పారు. ముఖ్యంగా డీసీసీ మాజీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్‌రావుకు కాంగ్రెస్ పార్టీలో అపారమైన అనుభవం ఉందని, విశ్వప్రసాద్‌రావ్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, నియోజక వర్గ ఇన్‌చార్జి అజ్మీరా శ్యాంనాయక్ సహకారంతో పని చేస్తామని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలోని అన్ని పంచాయతీలలో పార్టీ బలపరిచే అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తనపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం డీసీసీ పదవిని కట్ట బెట్టిందని చెప్పారు. ఇందుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. వారి సూచనల మేరకు పార్టీని జిల్లాలో బలోపేతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమెత విశ్వనాథ్, వైస్ చైర్మన్ జైవంత్‌రావ్, పార్టీ మండల అధ్యక్షులు షేక్ అబ్దుల్ ముకీద్, ఉపాధ్యక్షులు ప్రకాష్, మాజీ ఉపాధ్యక్షులు చిర్లే లక్ష్మణ్, షేక్ రషీద్, మాజీ సర్పంచులు కనక ప్రతిభ, రాథోడ్ సవిత రాందాస్, డైరెక్టర్లు లింగు, పంద్ర షేకు, నాయకులు మేస్రాం అంబాజీ, బాబర్, హైదర్, అజ్జులాలా, కోట్నాక దౌలత్‌రావ్, హైమద్, వసీం, ఆడ అమృత్‌రావ్ పాల్గొన్నారు.

**సిర్పూర్(యు) మండలంలో...**
జిల్లా ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని డీసీసీ అధ్యక్షురాలి ఆత్రం సుగణ అన్నారు. డీసీసీ అధ్యక్షురాలుగా నియామకమైన ఆత్రం సుగణ మొదటి సారిగా మంగళవారం పుల్లారా గ్రామానికి రావడంతో గ్రామస్థులు, ఆదివాసీలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కుడ్మేత యశ్వంత్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు ఆత్రం శంకర్, మాజీ సర్పంచ్ కనక ప్రతిభ వెంకటేశ్వర్‌రావు, సుద్దాల శ్రీనివాస్, గేడం శ్రీనివాస్, దేవిదాస్, రాము ఆరిఫ్, సోయం మోతిరాం, గ్రామస్థులు పాల్గొన్నారు.

**కెరమెరి మండలంలో...**
డీసీసీ అధ్యక్షురాలిగా నియమితులైన ఆత్రం సుగుణక్కను మంగళవారం కెరమెరి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాయంలో సన్మానించారు. అంతకు ముందు ఆమె మండల కేంద్రంలోని సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏసీఎం చైర్మన్ మునీర అహ్మద్, నాయకులు కుసుమ్‌రావు, లక్ష్మణ్‌రావు, జగన్నాథ్‌రావు, తులసీరాం, ఉత్తంనాయక్ తదితరులు పాల్గొన్నారు.



## కాంటాలతో పత్తి కొనుగోళ్లు
### పట్టించుకోని అధికారులు

**నార్నూర్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**
ఏజెన్సీ ప్రాంతమైన ఆదిలాబాద్ జిల్లా నార్నూర్, గాదిగూడ మండలంలోని మారుమూల గ్రామాలలో దళారి దందా మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా కొనసాగుతున్నది. ఆదిలాబాద్, ఉట్నూర్, ఇంద్రవెల్లి, ఆంధ్రకు సంబంధించిన దళారులు పల్లెల్లో పాతకాంటలతో పత్తిని తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ అమాయక రైతులను నిండా ముంచుతున్నారు. ప్రభుత్వం పత్తి క్వింటలుకు ధర రూ.8110 చెల్లిస్తున్నది. తేమశాతం పరిశీలించకుండానే నాణ్యత పేరుతో కోతలు విధిస్తూ రూ.6,300-6,500 వరకు చెల్లిస్తున్నారు. కొందరు వ్యాపారస్తులు ఆసామిల పేరుతో పంటలను అతి తక్కువ ధరకు కొనుగోలు చేసి.. సీసీఐలో విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. సంబంధిత శాఖ అధికారుల పర్యవేక్షణ లోపంతో దళారీ దందాకు అడ్డుకట్ట లేకుండా పోయింది. సంబంధిత శాఖ అధికారులు గ్రామాలలో పర్యటించిన వాహనాలు పట్టిన ఎంతో కొంత వారి వద్ద తీసుకొని వాహనాలను వదిలేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు దళారుల వ్యవస్థపై నిఘా పెట్టి అరికట్టాలని మండల వాసులు కోరుతున్నారు.

## సర్వే నంబర్ 23లో ఆక్రమణలు అడ్డుకోవాలి

**తాండూర్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**
ఏజెన్సీ కిష్టంపేటలోని సర్వే నంబర్ 23లోని ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ మంచిర్యాల జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు మండిగ రవీందర్ డిమాండ్ చేశారు. ఈ విషయమై ఆయన మంగళవారం నాయకులతో కలిసి తాండూరు తహసీల్దార్ జ్యోత్స్నకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంత మంది గిరిజనేతరులు ఆ భూమి తమదంటూ ట్రాక్టర్లు పెట్టి చదును చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారని ఆరోపించారు. ఇప్పటికే ఏజెన్సీలోని చాలా వరకు ప్రభుత్వ భూములను ఆక్రమించి ఇతరులకు విక్రయించారన్నారు. దీనిపై తహసీల్దార్ వెంటనే అధికారులను అక్కడికి పంపించి ఆక్రమణను అడ్డుకునేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ



తాండూరు మండల ప్రధాన కార్యదర్శి సమ్మయ్య, మాజీ సర్పంచి మణికుమార్, ఆదివాసీ కౌలవార్ సేవా సంఘం మండల అధ్యక్షుడు బాపు, మండల నాయకులు చిలుకయ్య, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఖేలో ఇండియా అస్మిత అథ్లెటిక్స్ లీగ్స్ సద్వినియోగం చేసుకోండి

**ఆసిఫాబాద్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**
దేశవ్యాప్తంగా 300 జిల్లాల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఖేలో ఇండియా అస్మిత అథ్లెటిక్స్ లీగ్స్ ఈ నెల 28న జిల్లాలో జరగనున్నట్లు అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడుకోట్నాకా విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి గుండం లక్ష్మణ్ తెలిపారు. 14, 16 సంవత్సరాల బాలికలకు మాత్రమే ఈ పోటీల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని నిర్వాహకులు వెల్లడించారు. ప్రతిభ కనబరిచిన వారిని జాతీయ స్థాయి క్యాంపులకు ఎంపిక చేయనున్నట్లు చెప్పారు. అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా తరపున ఇద్దరు కోచ్‌లు జిల్లాకు రానున్నట్లు సూచించారు.





## ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

**ముథోల్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**
మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు, మహిళలకు ప్రభుత్వం ద్వారా పంపిణీ చేస్తున్న ఇందిరా మహిళా శక్తి చీరల కార్యక్రమాన్ని మంగళవారం మండలంలోని కోలూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రారంభించారు. స్థానిక మాజీ సర్పంచ్ నాయకులతో కలిసి ఈ చీరల పంపిణీని చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు కాంతాల చంద్రకళ, శ్రీనివాస్ రెడ్డి, ఎం. శంకర్, నాయకులు కె. సురేష్ పటేల్, బి. మాధవరావు, ఐకేపీ సీసీ సరస్వతీ, ఇందిరామ్మ కమీటి సభ్యులు షేక్ లాల్ పాషా, ధర్మేందర్, కోలూర్ గ్రామ వీవోఏ అధ్యక్షురాలు శోభాబాయి, ఉపాధ్యక్షులు శేశాబాయి, కోశాధికారి అనుషాబాయి, సాగర్ బాయి, కారో బారి నర్సారెడ్డి, ఐకేపీ సీఏ ముత్యం, గ్రామస్తులు రాజు, నగేష్, శంకర్, షేక్ షౌకత్, సుశీల్ కుమార్, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ పోగొట్టుకున్న బాధితుడికి ఫోన్ అందజేత

**వాంకిడి, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**
వాంకిడి మండలం సరెండికి చెందిన రోహిత్ తన పోకో ఎస్ 2 మొబైల్‌ను వాంకిడి మార్కెట్‌లో పోగొట్టుకున్నాడు. దీనిపై వాంకిడి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ను ట్రేస్ చేసి రోహిత్‌కు అప్పగించారు. ఈ సందర్భంగా వాంకిడి ఎస్సై మహేందర్ మాట్లాడుతూ, మొబైల్ పోయిన లేదా దొంగిలించబడిన వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేస్తే మొబైల్‌ను గుర్తించే అవకాశాలు ఉంటాయన్నారు. కానిస్టేబుల్ నయీమ్‌ను అభినందించారు.



## కాసిపేటలో రెవెన్యూ సిబ్బంది నిర్లక్ష్యం

**కాసిపేట, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా కాసిపేట మండల తహసీల్దార్ కార్యాలయ పలువురి సిబ్బంది అలసత్వం, నిర్లక్ష్యం కారణంగా దరఖాస్తుదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాసిపేట మండల కేంద్రానికి చెందిన పోలవేణి తిరుపతి అనే వ్యక్తి కాసపేట శివారులోని పలు సర్వే నెంబర్లు పహాని నకలు రికార్డు కోసం దరఖాస్తు చేసుకున్నాడు. గత సెప్టెంబర్‌లో దరఖాస్తు చేసుకున్నాడు. కానీ ఇప్పటి వరకు ఇవ్వలేదని, తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగినా పట్టించుకోవడం లేదని, ఎన్ని సార్లు తిరిగినా రేపు, మాపు అంటూ తింపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి రికార్డు పహానీల నకలు రికార్డులు అందించాలని బాధితుడు కోరారు.

**మధ్యవర్తి ఉంటే పని త్వరగా..**
ఇటీవల కాలంలో కాసిపేట తహసీల్దార్ కార్యాలయంలో పలువురు సిబ్బంది ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తు న్నాయి. సామాన్యులు, రైతులు తహసీల్ కార్యాలయానికి వెళ్లాలంటేనే జంకుతున్నారనే విమర్శలున్నాయి. పనులు కోసం వెళ్తే కావాలని ఆలస్యం చేయడం, తిరిగి తిరిగి పని కాక విసిగి చెందిన తర్వాత ఎవరినో ఒకరిని మధ్య వర్తిని పట్టుకొని వస్తే త్వరగా పని చేస్తున్నారనే విమర్శలున్నాయి. త్వరగా కావాలంటే అక్కడి సిబ్బంది కొంత మంది మధ్య వర్తులతో డీల్ పెట్టుకున్నానే విమర్శలున్నాయి. ఏ పని కావాలన్నా మధ్యవర్తులతో కలిసి తహసీల్ కార్యాలయాల్లోకి అడుగు పెట్టాల్సిన పరిస్థితులు ఉన్నాయని, అప్పుడే



పనులు త్వరగా అవుతున్నాయి. వారి చెప్పిన వాటికి ఓకే అంటేనే పనులు సాఫీగా జరుగుతున్నాయని, లేదంటే ఏదో రకంగా కొర్రీలు పెట్టి పనులు ఆపేస్తున్నారని, రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిందేనని పలువురు పేర్కొంటున్నారు. దీనిపై తహసీల్దార్ సునీల్ కుమార్‌ను కార్యాలయ సిబ్బంది తీరుపై వివరణ కోరగా అలాంటిది ఏమీ లేదని, పనులు ఆగడం లేదన్నారు.



## వరి కొయ్యలను కాల్చొద్దు

### జిల్లా వ్యవసాయ సంచాలకులు కృష్ణ

**లక్షెట్టిపేట, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**
వరి కొయ్యలను కాల్చడం వలన పర్యావరణ కాలుష్యం, నెలలో ఉండే సూక్ష్మజీవులు నశించే అవకాశం ఉంటుందని సహాయ వ్యవసాయ సంచాలకులు కృష్ణ మంగళవారం స్థానిక రైతు వేదికలో నిర్వహించిన సమావేశానికి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులందరూ పంట అవశేషాలు కొయ్యలను నేలలో కలియ దున్నడం ద్వారా నేల కర్బన శాతాన్ని పెంచడం, సూక్ష్మజీవుల అభివృద్ధి పోషకాల యొక్క లభ్యత పెరిగి నేల సారవంతంగా మారి సూక్ష్మజీవులు వృద్ధి చెంది నేలకు అందించే రసాయన ఎరువులు కూడా మొక్కకు అంది అధిక దిగుబడులు సాధించుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. కావున రైతులందరూ పంట అవశేషాలు, వరి కోయాలను కాల్చవద్దని కొరారు.

## ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ట్రైనీ కలెక్టర్లు



**బోథ్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**
సోనాల మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను మంగళవారం రోజు నలుగురు ట్రైని కలెక్టర్లు సందర్శించారు పాఠశాల కు వచ్చిన ట్రైనీ కలెక్టర్ లను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు అనంతరం వారు పాఠశాలలోని మౌలిక సదుపాయాలు పరిశీలించి విద్యార్థుల ద్వారా పాఠ్య ప్రణాళిక, మౌలిక వసతులు, మధ్యాహ్న భోజనం గురించిన పలు విషయాలు తెలుసుకున్నారు. ట్రైనీ కలెక్టర్లను ఉపాధ్యాయులు రాజ్యాలక్ష్మి, భారతిలు సన్మానించారు.

## మహిళ అక్రమ రవాణా కేసులో నలగురికి జైలు

**ఆసిఫాబాద్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**
మహిళాను అక్రమ రవాణా చేసిన కేసులో నలగురికి జైలు శిక్ష విధించిన ఘటన ఆసిఫాబాద్‌లో చోటు చేసుకుంది. ఆదిలాబాద్ ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టు ప్రధాన న్యాయమూర్తి కుమార్ వివేక్ మంగళవారం తీర్పు ఇచ్చారు. ఎస్పీ నితిక పంత్ తెలిపిన వివరాల ప్రకారం.. తిర్యాణీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓమహిళను గౌరుబాయి వెంకటి హరిదాస్ (కానిస్టేబుల్) పని ఇస్తామని మాయ మాటలు చెప్పి.. మధ్య ప్రదేశ్ లోని లాలాగిరి గోస్వామి అనే వ్యక్తి రూ.1.30 వేలు విక్రయించారు. బాధితురాలు తల్లి ఫిర్యాదు మేరకు తిర్యాణీ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. నలుగురిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచగా.. నేరం రుజువు కావడంతో ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టు ప్రధాన న్యాయమూర్తి వివేక్ గౌరుబాయి, ఏఈ వెంకటి, ఏ3 హరిదాస్ లకు ఐదేళ్ల చొప్పున జైలు శిక్షతో పాటు రూ.5వేలు జరిమానా విధించారు. ఏ4 లాలాగ్రి గోస్వామికి పదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.10వేలు జరిమానా విధిస్తూ తీర్పు విధించారు.

# విజ్ఞాన శాస్త్రం అనేది ఒక నిరంతర ప్రక్రియ






### కుమ్రంభీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**
విజ్ఞాన శాస్త్రం అనేది ఒక నిరంతర ప్రక్రియని ఒక రోజుతో పూర్తిగా తెలుసుకోలేమని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని సెయింట్ మేరీ ఉన్నత పాఠశాలలో జిల్లా ఇంచార్జీ డిఈఓ దీపక్ తివారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 53వ జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన, ఇన్‌స్పైర్ మనాక్‌కు చైర్మన్ హోదాలో ముఖ్యఅతిథిగా హాజరై సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్రం అనేది ఒక రోజుతో అర్థమయ్యేది కాదన్నారు. ప్రతి వ్యక్తి జీవితంలో అపజయం అనేది వస్తుందని దాని నుండి పాఠాలు నేర్చుకుని చేసిన తప్పులను సరిదిద్దుకొని విజయం వైపు నడవాలన్నారు. సైన్స్ దీనిని ఎప్పుడు నేర్పుతుందని చరిత్రలో ఎంతోమంది శాస్త్రజ్ఞులు తమ ప్రయోగాలలో ఒకేసారి విజయవంతమైన వారు ఎవరు లేరన్నారు. న్యూటన్, ఐన్ స్టీన్ లాంటివాళ్ళు కూడా అనేక ప్రయత్నాలు చేశారని గుర్తు చేశారు. విద్యార్థులు చిన్ననాటి నుండి ప్రశ్నించే తత్వాన్ని అలవాటు చేసుకోవాలని అప్పుడే ఎదుగుదల సాధ్యమవుతుందన్నారు. సైన్స్ ఫెయిర్ నిర్వహణ ఎంతో బాగుందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవడంతో పాటు ప్రత్యేకంగా బస్సు ద్వారా ఏర్పాటు చేసిన సైన్స్ లాబరేటరీ సందర్శించి కొత్త విషయాలు తెలుసుకోవాలన్నారు. శోధించి సాధించాలి తప్ప సులభంగా వచ్చేదానిని ఎంచుకోవద్దన్నారు. అంతకుముందు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిని రమాదేవి మాట్లాడుతూ విద్యార్థుల యొక్క హావభావాలు క్రమశిక్షణ చూడడానికి ప్రదర్శనలు ఉపయోగపడతాయన్నారు. రాష్ట్రస్థాయిలో విద్యార్థులను నైపుణ్యవంతంగా చేసేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలను తిలకించడంతోపాటు విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకుని పలు ప్రశ్నలను సంధించారు. తెలియని ప్రశ్నలను తెలుసుకోవాలని వారికి సూచించారు. వైజ్ఞానిక ప్రదర్శన సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. జిల్లావ్యాప్తంగా 300 ప్రదర్శనలు రెండు రోజులపాటు కొనసాగనున్నాయి. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ దేవాజి, సమన్వయకర్త మధుకర్, సభ్యులు శ్రీదేవి, రాందాస్, ప్రభాకర్, ఆర్గనైజింగ్ సభ్యులు హనుమంతు, సుభాష్ పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

**బెజ్జూర్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**
బెజ్జూర్ మండలంలోని అంగన్వాడి కేంద్రాలలో ఇందిరా మహిళా శక్తి చీరలను ఐకెపి ఎపిఎం మోహన్ దాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూస శంకర్ మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం ఇందిరా శక్తి చీరలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో మహిళల గౌరవాన్ని కాపాడేందుకు ఇందిరాగాంధీ జన్మదినం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడపడుచుకు చీరలను అందించడం జరుగుతుందని వారు తెలిపారు. పేదల సంక్షేమం కోరే ప్రభుత్వమని అన్నారు. మహిళలు తమ కాళ్ళ మీద నిలబడి



కుటుంబ పోషణతో పాటు వ్యాపారాలు చేసుకుని స్వయం సమృద్ధిదిశగా ప్రయాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆత్రం రాజారాం, కార్యదర్శి గురుదాస్, కేశవ్, శివజీ, దుర్గయ్య పాల్గొన్నారు.

## మహిళలందరికీ చర్యలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం



**ఆసిఫాబాద్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని మహిళలందరికీ చర్యలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి దత్తారావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు, సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లాతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి మహిళకు చీర అందించే లక్ష్యంతో 1.11 లక్షల చీరలు పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. రెండు రోజుల్లో చీరల పంపణీ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. మహిళా శక్తి ఎంతో గొప్పదని కొనియాడారు. ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల సభ్యులు రుణాలు తిరిగి చెల్లింపులు ఆదర్శంగా నిలుస్తున్నారని జిల్లాలో 98 శాతం తిరిగి చెల్లింపు జరగడమే దీనికి నిదర్శనం అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ చీరలు వృధా చేయకుండా ఉపయోగించుకోవాలన్నారు. స్వయం సహాయక సంఘాలలో 16 నుంచి 18 సంవత్సరాల కిశోర బాలికలను కూడా చేర్చుకోవడానకిఇ తీసుకున్న నిర్ణయం హర్షిందగ్గదన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ అలీ బీన్ అహ్మద్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ప్రమీల, శ్రీదేవి, డీపీఎం యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.




## గల్ఫ్ పాలసీ రూపకల్పన

### నిర్మల్ జిల్లాలో ఎన్నారై కమిటీ పర్యటన

**నిర్మల్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ గల్ఫ్ ఎన్నారై పాలసీ రూపకల్పనలో భాగంగా, గల్ఫ్ వలసలు, సమస్యలు, పరిష్కారాలపై అధ్యయనం కోసం ఎన్నారై అడ్వయిజరీ కమిటీ చైర్మన్ డా.బి.ఎం. వినోద్ కుమార్, వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి డిసెంబర్ 3,4 తేదీల్లో నిర్మల్ జిల్లా ఖానాపూర్, జన్నారం ప్రాంతాలలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా గల్ఫ్ కార్మికులు, తిరిగి వచ్చిన ఉద్యోగులు, ప్రభావిత కుటుంబాలతో పాటు జిల్లా కలెక్టర్, ఎస్పీ, వివిధ శాఖల అధికారులు, విద్యావేత్తలు, రిక్రూటింగ్ ఏజెన్సీలు, సామాజిక సంస్థల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి సమాచారం సేకరించనున్నారు. ఈ పర్యటనకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## లేబర్ కార్డులను వెంటనే పునరుద్ధరించాలని వినతి

**మంచిర్యాల, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**
భవన నిర్మాణ రంగాన్ని ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించవద్దని డిమాండ్ చేస్తూ తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా చేపట్టారు. జీవో నెం.12ను సవరించి ప్రభుత్వమే భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలను అందించాలని కోరారు. అక్రమంగా బీమా కంపెనీలకు ఇచ్చిన రూ. 346 కోట్లను వెల్ఫేర్ బోర్డులో జమచేయాలన్నారు. రెన్యువల్ కాకుండా ఉన్న లేబర్ కార్డులను వెంటనే పునరుద్ధరించాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. సమస్యల పరిష్కారం కోరుతూ కలెక్టరేట్‌లో వినతిపత్రాన్ని ఇచ్చారు.




# సంక్షేమ పథకాల్లో మహిళలకు పెద్దపీట

- మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి
- రుణాలనుత సద్వినియోగం చేసుకోవాలి
- బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్
- లబ్ధిదారులకు రుణాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**బెల్లంపల్లి, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)** మహిళల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వడ్డీ లేని రుణాల పంపిణీలో భాగంగా మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, మండలాల తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో కలిసి లబ్ధిదారులకు వడ్డీ లేని రుణాల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల సంక్షేమం, అభివృద్ధి కొరకు అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. మహిళల ఉన్నతి – తెలంగాణ ప్రగతి నినాదంతో వ్యాపార రంగంలో మహిళలను ప్రోత్సహిస్తూ వ్యాపారాల నిర్వహణకు అవసరమైన ఆర్థిక తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా, ఆరోగ్యంగా బలంగా ఉండాలని, ప్రభుత్వం మహిళల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. బెల్లంపల్లి శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులను చేయాలని ఉద్దేశంతో మహిళ ఆర్థిక ప్రగతిని ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా మహిళల ఆర్థిక అభివృద్ధికి వడ్డీ లేని రుణాలను అందిస్తుందని తెలిపారు. మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళను కుటుంబ పెద్దగా గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా కోళ్ళ పెంపకం, డైరీ ఫార్మ్, క్యాంటీన్ ఇతర వ్యాపార రంగాలలో మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో స్వయం సహాయక సంఘాలను భాగస్వామ్యం చేయడం జరిగిందని, మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం బెల్లంపల్లి నియోజక వర్గ పరిధిలోని 2 వేల 671 స్వయం సహాయక సంఘాలకు 2 కోట్ల 31 లక్షల 12 వేల రూపాయల వడ్డీ లేని రుణాల పంపిణీ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, మహిళా సమాఖ్య ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, మహిళలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## పత్తి వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**లక్ష్మణచాంద, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)** నిర్మల్ – మంచిర్యాల జాతీయ రహదారిపై లక్ష్మణ చందా మండలంలోని కనకాపూర్ ప్రధాన కూడలిలో మంగళవారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో పొట్ట పెల్లి గ్రామానికి చెందిన సాయన్న మృతి చెందారు. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. సాయన్న గ్రామం నుంచి కనకాపూర్ కూడలి మీదుగా జాతీయ రహదారి పైకి వెళ్తున్న క్రమంలో.. ఖానాపూర్ నుంచి నిర్మల్ వైపు పత్తి లోడుతో వెళ్తున్న వాహనం సాయన్నను వెనక నుంచి బలంగా ఢీకొట్టి.. కొంత దూరం వెళ్లి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో సాయన్న తీవ్ర గాయాలపాలయ్యారు. స్థానికులు 108 కు సమాచారం అందించి అంబులెన్స్‌లో నిర్మల్‌కు తరలించారు. పత్తి వాహనంలో ఉన్న డ్రైవర్, మరో వ్యక్తి స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

## నేడు కుమ్రంభీం విగ్రహావిష్కరణ

**ఉట్నూర్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)** ఉట్నూర్ మండలంలోని కొత్తగూడ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆదివాసీ పోరాటయోధుడు కొమురంభీం విగ్రహాన్ని బుధవారం ఆవిష్కరించనున్నట్లు మంగళవారం గ్రామ పటేల్ ఆత్రం అక్కు ప్రకటనలో తెలిపారు. దీనికి ఆదివాసీ పెద్దలు, నాయకులు భారీ ఎత్తున హాజరై విజయవంతం చేయాలన్నారు.

## జీసీసీ సొసైటీల సర్వసభ్య సమావేశం



**ఆదిలాబాద్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)** మంగళవారం ఆదిలాబాద్, ఇచ్చోడ జీసీసీ సొసైటీ (గిరిజన ప్రాథమిక సహకార మార్కెటింగ్ సొసైటీ) సర్వ సభ్య సమావేశాలను గిరిజన సహకార సంస్థ (జీసీసీ) ఉట్నూర్ డివిజనల్ మేనేజర్ చైర్మన్ సందీప్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. గత ఆరు నెలల్లో సాధించిన ప్రగతి నివేదికను సంబంధిత మేనేజర్లు చదివి వినిపించారు. ఈ సమావేశం లో పాల్గొన్న సభ్యులు జీసీసీ తరుపున మారుమూల గిరిజన ప్రాంతాలలో ఉన్న డీఆర్ డిపోలను బలోపేతం చేసి, బియ్యంతో పాటు ఇతర నిత్యావసర వస్తువులు తక్కువ ధరలకే అందించేలా చేయాలనీ, అవసరమైన చోట కొత్త భవనాలు నిర్మించాలని, ధాన్యం, కందులు, మొక్క జొన్న, సోయా వంటి పంటల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలనీ తీర్మానించారు. అవసరమైన చోట గోడౌన్‌లకు మరమ్మతులు చేయాలని, వాటికీ సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అనుమతి తీసుకొని, పనులు ప్రారంభించాలని తీర్మానించారు. జీసీసీకి సంబంధించిన ఆస్తులని, భూములను కాపాడటానికి రక్షణ చర్యలు తీసుకోవటానికి తీర్మానించారు. జీసీసీ సంస్థ అభివృద్ధి పథం లో పయనించాలని, సిబ్బంది అందరు కలిసి కృషి చేయాలని ఈ సందర్భంగా డివిజనల్ మేనేజర్ సందీప్ కుమార్ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో మేనేజర్లు ఇస్తారి, గులాబ్ సింగ్, ఆదిలాబాద్, ఇచ్చోడా సొసైటీల సిబ్బంది, డివిజనల్ సిబ్బంది, అధికార, అనధికార సభ్యులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ



**ముథోల్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)** రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక ప్రవేశపెట్టిన మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేయాలని ఆదేశించడంతో మంగళవారం కుంటాల మండలంలోని విట్టాపూర్ పెంచికల్ పాడు గ్రామాల తో పాటు ఆయా గ్రామాల్లో ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రతి ఒక్కరికి ఇందిరా మహిళా శక్తి ద్వారా డాక్రా సంఘ మహిళలకు ప్రజాపాలన ప్రభుత్వంలో చీరలను పంపించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మి రమేష్ మహిళా సంఘాల సభ్యురాలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**మంచిర్యాల, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)** ప్రభుత్వం మహిళల సంక్షేమం దృష్ట్యా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వడ్డీలేని రుణాల పథకం మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో గల జైపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో జైపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో చెన్నూర్ నియోజకవర్గంలోని మండలాల తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో కలిసి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంచిర్యాల రాజస్వ మండల అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి, అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తూ వ్యాపార రంగాలలో రాణించే విధంగా ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వనజా రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ, మహిళ సంఘం ప్రతినిధి మాలతి, మహిళా సమాఖ్య సభ్యులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధికి ఊతం అందిస్తున్న జీడీఆర్

**లోకేశ్వరం, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)** భైంసా పట్టణము ఒకప్పుడు జిన్నింగ్ ఫ్యాక్టరీలతో, ఆయిల్ మిల్స్‌తో పెద్ద వ్యాపార కేంద్రంగా ఉండేది. పట్టణంలో ఒకప్పుడు దాదాపు 40 జిన్నింగ్ ఫ్యాక్టరీలు, పదుల సంఖ్యల్లో ఆయిల్ మిల్స్ ఉండేవి. ఒక్కొక్క ఫ్యాక్టరీలో సుమారు 100 పైన మంది కార్మికులు పని చేసేవారు.20 నుంచి 30 మంది గుమస్తాలు ఉండేవారు. మహారాష్ట్ర ,తెలంగాణ రాష్ట్రాల నుంచి భారీగా పత్తి లారీలు వచ్చేవి. పరిసర ప్రాంతాల రైతులు ఎడ్ల బండ్ల పైన, టాక్టర్ల పైన పత్తి అమ్మకానికి తెచ్చేవారు. పత్తిబండ్లతో తో లారీలతో రోడ్లన్నీ దిగ్బంధం అయ్యేవి. ఈ విధంగా ఎన్నో సంవత్సరాలు భైంసా వ్యాపార కేంద్రంగా ఉంటూ ఎందరో మందికి ఉపాధి కల్పించింది. ప్రస్తుతం రైతులు పత్తి సాగుపై మక్కువ చూయించకపోవడంతో ఫ్యాక్టరీలు, మూతపడిపోయాయి. మూడు నాలుగు ఫ్యాక్టరీలు మాత్రమే నడుస్తున్నాయి. వేలాదిమంది కార్మికులు, గుమస్తాలు జీవనోపాధిని కోల్పోయారు. ఉపాధి లేక కొంతమంది పట్టణాలకు వలస వెళ్లారు. ఇటువంటి పరిస్థితిని గమనించిన డాక్టర్ అనిల్ కుమార్ జాదవ్ తన తండ్రి అయిన గాధవ్ దేవ్ రావ్ పాటిల్ పేరట జిడిఆర్ మెమోరియల్ కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను స్థాపించి, ఎందరో మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించారు. భైంసా డివిజన్ పరిసర ప్రాంతాల ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలు సేవాభావంతో అందిస్తున్నారు.ఒకవైపు నిరుద్యోగులకు ఉపాధిని, మరోవైపు



ప్రజలకు నాణ్యమైన, ఆధునిక వైద్య సదుపాయాలతో వైద్య సేవలు అందిస్తున్నారు.

## జాతీయ రహదారిపై టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి

**గుడిహత్నూర్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)** శర్మదాబా సమీపంలోని జాతీయ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని సుమారు 40 ఏళ్ల వ్యక్తి మృతి చెందాడు. అతివేగంగా వచ్చిన టిప్పర్ ఢీకొనడంతో తీవ్రగాయాలైన అతడిని రిమ్స్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడిని ఎవరైనా గుర్తిస్తే సంప్రదించాలన్నారు.



# 42 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిందే

## బీసీ సంఘాల నాయకుల డిమాండ్





చెన్నూర్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)
బీసీలకు స్థానిక సంస్థలతో పాటు చట్ట సభలు, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆ సంఘాల నేతలు ఆందోళన బాట పట్టారు. ఈ మేరకు మంగళవారం మంచిర్యాల జిల్లా చెన్నూర్‌లో నల్ల బ్యాడ్జీలతో నిరసన ర్యాలీ తీశారు. స్థానిక మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రీబాయిపూలే విగ్రహాలకు పూలమాలలు వేశారు. అనంతరం రిజర్వేషన్లకు సంబంధించిన ప్రతులను దహనం చేశారు. తహసీల్దార్ మల్లికార్జున్‌కు వినతి పత్రం అందజేశారు. బీసీ సంఘాల నాయకులు రమేశ్‌యాదవ్, కృష్ణ పాల్గొన్నారు. కోటపల్లి మండల కేంద్రంలో బీసీ సంఘాల నాయకులు నిరసన ప్రదర్శన చేపట్టారు. సర్వాయిపేట నుంచి కోటపల్లి వరకు బైక్ ర్యాలీ తీశారు. కోటపల్లిలో రోడ్డు బైఠాయించి సర్కారుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బీసీలంటే కాంగ్రెస్ పార్టీకి మొదటి నుంచి చిన్నచూపని, కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉండాలని డిమాండ్ చేశారు. అనంతరం కో టపల్లి ఎంపీడీవో కార్యాలయ టైపిస్ట్ దెందుకూరి శివనాగ స్వాతిక్‌కు వినతి పత్రం అందించారు. బీసీ సంఘాల నాయకులు పెద్దపోలు సాంబాగౌ డ్, ఎరినాగుల ఓదెలు, పెద్దింటి పున్నంచంద్, నారాయణ, మారిశెట్టి విద్యాసాగర్, గుర్రం శ్రీనివాస్, గాదె శ్రీనివాస్, కందుల వెంకటేశ్, పూరెళ్ల మహేశ్, కామ శ్రీనివాస్, సల్పాల పోచం, కాయిత మల్లేశ్, రాళ్లబండి శ్యాంసుందర్, కడార్ల ధనుంజయ్, అంగ సంపత్, మహేందర్ పాల్గొన్నారు. మందమర్రి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మను బీసీ సంక్షేమ సంఘం నాయకులు దహనం చేశారు. సంఘం పట్టణ అధ్యక్షుడు సకినాల శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నేరెళ్ల వెంకటేశ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చి మోసం చేసిందని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు వెంటనే 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని, బీసీలకు వ్యతిరేకంగా జారీ చేసిన జీవో 46ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం పట్టణ అధ్యక్షుడు గంగరాజుల రాంచందర్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు రామసాని శేఖర్, బేర వేణుగోపాల్, గట్ల సారంగపాణి, దేవులపల్లి ప్రభాకర్, పారుపల్లి శివరామకృష్ణ, రాజు, మడ్డి వేణుగోపాల్, జమాల్పురి నర్సోజీ, సత్యనారాయణ, మాదగోని శంకర్, పోలు కుమారస్వామి, చింతల రమేశ్ పాల్గొన్నారు.

# బొలెరో ఢీకొని వ్యక్తి దుర్మరణం

లక్ష్మణచాంద, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)
మండలంలోని కనకాపూర్ మూలమలుపు వద్ద ఘోర ప్రమాదం సంభవించింది. లక్ష్మణచాంద వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనదారున్ని మామడ నుండి నిర్మల్ వైపు వస్తున్న బొలెరో వాహనం అతివేగంగా ఢీకొనడంతో తీవ్రగాయాలై చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల మేరకు మండలంలోని పొట్టపల్లి(కె) గ్రామానికి చెందిన చించోలి సాయన్న(69) మంగళవారం ఉదయం తన భార్యను నిర్మల్ బస్టాండ్‌లో దించేందుకు తన స్కూటీ పై వెళ్లాడు. తిరిగి స్వగ్రామానికి వస్తున్న క్రమంలో కనకాపూర్ ఎక్స్ రోడ్డు వద్ద తన స్కూటీని లక్ష్మణచాంద వైపు తిప్పుతున్నాడు. ఇదే సమయంలో ఓ బొలెరో వాహనం మామడ నుంచి నిర్మల్ వైపు అతివేగంగా వస్తున్నది. ఈ క్రమంలో మూల మలిగిన క్రమంలో ద్విచక్ర వాహనదారున్ని బొలెరో వాహనం బలంగా ఢీకొంది. దీంతో పాటు సాయన్నతల, కాళ్లు, ఛాతి పై నుంచి వాహనం టైర్లు వెళ్లడంతో తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన స్థానికులు అతన్ని వెంటనే నిర్మల్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించి మృతిచెందాడు. మృతుడి భార్య బుచ్చవ్వ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.



# విద్యుత్ షాక్‌తో లారీ డ్రైవర్ మృతి

కాగజ్‌నగర్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)
కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం చింతగూడ గ్రామంలో విషాదం నెలకొంది. కంకర లారీని అన్‌లోడ్ చేస్తుండగా విద్యుత్ వైర్లు తగిలి డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడు చింతగూడ గ్రామానికి చెందిన కొట్రంగి రాములు (43)గా గుర్తించారు. ఆయన ముత్యంపేట్ నుంచి కంకర లోడుతో లారీని తీసుకుని చింతగూడ చేరుకున్నారు. లారీని అన్‌లోడ్ చేస్తున్న సమయంలో, లారీపై భాగాన ఉన్న విద్యుత్ తీగలు ప్రమాదవశాత్తూ వాహనాన్ని తాకాయి. దీంతో రాములు తీవ్రమైన విద్యుత్ షాక్‌కు గురయ్యారు. కుటుంబ సభ్యులు, స్థానికులు గమనించి లోపే ఆయన ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని



పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ దుర్ఘటనపై పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. డ్రైవర్ కొట్రంగి రాములు మృతితో చింతగూడ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# బస్సులో నుంచి పడి.. ఒకరి మృతి





ఆదిలాబాద్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)
పదో తరగతి చదువుతున్న కుమార్తె అక్షరను ఇంటర్‌లో హైదరాబాద్‌లోని మంచి కళాశాలలో చేర్పించాలని భావించి వెళ్లి వస్తూ తండ్రి మృత్యువాత పడిన విషాద ఘటన చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి... ఆదిలాబాద్ సమీపంలోని బెల్లూరిలో నివాసం ఉండే అంచెట్టి స్వామి(42) దినపత్రికల ట్రాన్స్‌పోర్టుతో పాటు పాల వ్యాపారం చేసేవాడు. కుమార్తెకు హైదరాబాద్‌లో మంచి కళాశాలలో సీటు రిజర్వు చేసుకోవటానికి భార్య మమతను తీసుకొని వెళ్లారు. ఆదివారం సాయంత్రం ఆదిలాబాద్ డిపో బస్సులో హైదరాబాద్ నుంచి తిరుగు ప్రయాణం అయ్యారు. మధ్యలో భిక్కనూరు వద్ద స్వామికి వాంతులయ్యేలా ఉండటంతో ఆయన భార్య మమత విషయాన్ని బస్సు డ్రైవర్‌కు చెప్పి ఆపమంది. కానీ, డ్రైవర్ బస్సు ఆపకుండా డోర్ వద్ద నిలబడి వాంతి చేసుకోవాలని ఉచిత సలహా ఇచ్చాడు. డోర్ దగ్గర నిలబడిన స్వామి బస్సు వేగానికి జంగంపల్లి వద్ద అదుపుతప్పి పడిపోగా బస్సు వెనుక చక్రాల కింద పడి అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యాడు. ఈ మేరకు భిక్కనూరు పోలీసులు సోమవారం కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.



# విద్యుత్ శాఖ అధికారిగా రాజన్న

మంచిర్యాల, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)
మంచిర్యాల జిల్లా విద్యుత్ శాఖ అధికారిగా బానోత్ రాజన్న బాధ్యతలు స్వీకరించారు. బెల్లంపల్లిలో డీఈగా విధులు నిర్వహించిన ఆయన ఎస్ఈగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు, ఉద్యోగులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఈ రాజన్న మాట్లాడుతూ.. జిల్లాలో నిరంతరాయంగా మెరుగైన విద్యుత్ సరఫరా అందిస్తామని తెలిపారు.

## ఆదివాసీల హక్కుల కోసం

# సమష్టిగా పోరాడాలి

ఆదిలాబాద్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)
ఆదివాసీల హక్కుల కోసం అందరు ఐక్యతతో పోరాడాలని మాజీ ఎంపీ సోయం బాపూరావు అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ పట్టణంలో ఆయనను రాజ్ గోండ్ సేవ సమితి విద్యార్థి సంఘం జిల్లాధ్యక్షుడు చత్రూ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆదివాసీల అభివృద్ధిపై విస్తృతంగా చర్చించారు. రాజ్‌గోండ్ సంఘం బలోపేతానికి కృషి చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాపూరావు పేర్కొన్నారు.


# కలెక్టర్‌ను అభినందించిన ఎస్పీ

నిర్మల్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)
జలసంచాయ్-జనభాగీదారీ అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌ను జిల్లా ఎస్పీ జానకి షర్మిల మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌ను కూడా ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం కేక్ కట్ చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు భరోసా

బోథ్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)
సీఎంఆర్ఎఫ్‌తో పేద ప్రజలకు ఆర్థిక భరోసా లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అసెంబ్లీ ఇన్‌ఛార్జ్ ఆడే గజేందర్ పేర్కొన్నారు. భీంపూర్ మండలం పిప్పలకోటి గ్రామానికి చెందిన శ్రీకాంత్‌కు మంజూరైన రూ. 1,07,500 విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కును కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

# ప్రసవంలో విషాదం.. తల్లి, శిశువు మృతి



- రోడ్డు సౌకర్యం, మొబైల్ సిగ్నల్ సరిగ్గా లేక..
- ఆటోలో ఉట్నూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో ఆటో చెడిపోవడంతో..
- తిరిగి ఇంటికి తీసుకువెళ్లిన కుటుంబ సభ్యులు
- ఇద్దరు మగ శిశువులకు జన్మనిచ్చి..
- నిండుబాలింత, శిశువు మృతి
- మరో శిశువుకు ఉట్నూర్ ఆస్పత్రిలో చికిత్స

ఉట్నూర్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)
పురిటి నొప్పులతో బాధపడుతున్న ఓ గిరిజన మహిళ ప్రసవ వేదనలో కవలలకు జన్మనిస్తున్న సమయంలో ఆ మహిళ ప్రాణాలను విడిచిన ఘటన ఉట్నూర్ మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కన్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని రాజులమదుగు గ్రామానికి చెందిన గిరిజన మహిళ టెకం జంగుబాయి (37)కి సోమవారం ఉదయం పురిటి నొప్పులతో బాధపడుతుంది. ఈ క్రమంలోనే రోడ్డు సౌకర్యం, మొబైల్ సిగ్నల్ సరిగ్గా లేకపోవడంతో వెంటనే కుటుంబ సభ్యులతో కలిసి ఆటో సహాయంతో ఉట్నూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే ఆటో చెడిపోవడంతో దిక్కుతోచని స్థితిలో తిరిగి కుటుంబ సభ్యులు ఆ మహిళను గ్రామానికి తరలించారు. గ్రామానికి తరలించిన వెంటనే మహిళకు పురిటినొప్పులు ఎక్కువ కావడంతో ఇద్దరు మగ శిశువులకు జన్మనిచ్చింది. ప్రసవ సమయంలో ఒక శిశువు ప్రాణాలతో ఉండగా మరో శిశువుతో పాటు ఆ తల్లి అస్వస్థతకు గురై మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. వెంటనే శిశువును స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ విషయమై అడిషనల్ డీఎంహెచ్ఓ మనోహర్‌ను వివరణ కోరగా.. ఈ సంఘటన తన దృష్టికి వచ్చిందని, ప్రస్తుతం సేలవులో ఉన్నానని, ఈ ఘటనపై విచారణ జరిపిస్తున్నమని త్వరలోనే వివరాలను వెల్లడిస్తామని సమాధానం చెప్పారు.

# రామ్ ఖాతాలో బ్లాక్ బస్టర్ పడ్డట్టేనా?



ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని నుంచి సినిమా వస్తుందంటే ఆ కిక్కే వేరు. కానీ ఈసారి రామ్ కేవలం ఎంటర్టైన్మెంట్ మాత్రమే కాదు, గుండెల్ని పిండేసే ఎమోషన్ తో వస్తున్నాడు. పాటలు, ట్రైలర్ తో ఇప్పటికే హైప్ క్రియేట్ చేసిన 'ఆంధ్ర కింగ్ తాలూకా' ఇప్పుడు రిలీజ్ కు రెడీ అయింది. తాజాగా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ సినిమా గురించి బయటకు వచ్చిన రిపోర్ట్ చూస్తుంటే, ఫ్యాన్స్ కాలర్ ఎగరేసుకోవడం ఖాయం అనిపిస్తోంది.లేటెస్ట్ గా అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమాకు U/A సర్టిఫికెట్ లభించింది. ఇక రన్ టైమ్ విషయానికి వస్తే, యాడ్స్ లేకుండా సినిమా 2 గంటల 35 నిమిషాల నిడివితో లాక్ చేశారు. మరీ ఎక్కువ కాకుండా, మరీ తక్కువ కాకుండా పర్ఫెక్ట్ రన్ టైమ్ తో వస్తున్నారు. అయితే అసలు విషయం రన్ టైమ్ లో లేదు, కంటెంట్ లో ఉంది.సెన్సార్ రిపోర్ట్ ప్రకారం రామ్ పోతినేని వన్ మ్యాన్ షో అని తెలుస్తోంది. ఆయన నటన సినిమాకు ప్రధాన ఆస్తిగా నిలవనుందట. రెగ్యులర్ కమర్షియల్ సినిమాల్లా కాకుండా, కథ చాలా ఫ్రెష్ గా, కొత్తగా ఉందని టాక్. ఒక సినిమా స్టార్ కు, అతని అభిమానికి మధ్య ఉండే ఎమోషనల్ బాండింగ్ ను దర్శకుడు మహేశ్ బాబు పి చాలా ఆర్గానిక్ గా, అద్భుతంగా చూపించారని ప్రశంసిస్తున్నారు.ముఖ్యంగా సినిమాలోని చివరి 45 నిమిషాలు అదిరిపోతుందని చెబుతున్నారు. క్లైమాక్స్ ఎపిసోడ్స్ ఇంతకు ముందెన్నడూ చూడని విధంగా డిజైన్ చేశారట. ఆ ఎమోషనల్ కోర్ ఆడియన్స్ ను కచ్చితంగా కంటతడి పెట్టిస్తుందని అంటున్నారు. కన్నడ స్టార్ ఉపేంద్ర క్లైమాక్స్ లో వచ్చే సీన్స్ గూస్ బంప్స్ తెప్పిస్తాయని, సినిమాకు ఇవే హైలైట్ గా నిలుస్తాయని స్ట్రాంగ్ గా వినిపిస్తోంది.ఇక రామ్, హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే మధ్య కెమిస్ట్రీ కూడా బాగా వర్కవుట్ అయిందట. అలాగే తండ్రి పాత్రలో రావు రమేష్, రామ్ మధ్య వచ్చే సన్నివేశాలు మనసుకు హత్తుకునేలా ఉంటాయని సమాచారం. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణ విలువలు సినిమాను విజువల్ గా చాలా గ్రాండ్ గా చూపించాయని తెలుస్తోంది. ప్రతి ఫ్రేమ్ లోనూ క్వాలిటీ కనిపిస్తోందని సెన్సార్ సభ్యుల నుంచి టాక్ వస్తోంది.సెన్సార్ టాక్ అయితే పాజిటివ్ గానే కాదు, బ్లాక్ బస్టర్ వైబ్స్ ఇస్తోంది. రిపోర్ట్స్ పాజిటివ్ గా వస్తుండటంతో అంచనాలు పీక్స్ కు వెళ్లాయి. నవంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా రిలీజ్ అవుతున్న ఈ 'ఆంధ్ర కింగ్ తాలూకా', బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి రికార్డులు సృష్టిస్తుందో చూడాలి. ఫైనల్ గా రామ్ ఈసారి గట్టిగానే కొట్టేలా ఉన్నాడు.

# శింబు సినిమాలో విలన్‌గా విజయ్ సేతుపతి

కోలీవుడ్ నటుడు శింబు డైరెక్టర్ వెట్రిమారన్ కాంబినేషన్‌లో రూపొందుతున్న సినిమా 'అరసన్' తెలుగులో 'సామ్రాజ్యం' ) పేరుతో విడుదల కానుంది. ఈ సినిమాలో విలన్‌గా విజయ్ సేతుపతి నటించనున్నట్లు ఎప్పటినుంచో వార్తలు వస్తున్నాయి. తాజాగా ఈ విషయాన్ని నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రాజెక్ట్‌లోకి విజయ్ సేతుపతికి స్వాగతం పలుకుతూ పోస్ట్ పెట్టారు. ఇక ఈ చిత్రంలో హీరోయిన్‌గా సమంతను ఎంపిక చేయనున్నట్లు సమాచారం. ఆమెతో చిత్రబృందం చర్చలు జరుపుతున్నట్లు టాక్ వినిపిస్తోంది. అలాగే కీర్తి సురేశ్, శ్రీలీల పేర్లు కూడా ప్రచారంలో ఉన్నాయి. అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రం 'వడచెన్నై'లో యూనివర్స్‌లో భాగంగానే రానున్నట్లు గతంలో వెట్రిమారన్ తెలిపారు.







# 'అవతార్' కోసం ఇండియాలో ఇంత క్రేజా..?

హాలీవుడ్ స్టార్ డైరెక్టర్ జేమ్స్ కామెరూన్ తెరకెక్కించిన సైన్స్ ఫిక్షన్ సిరీస్ చిత్రం 'అవతార్' వరల్డ్‌వైడ్‌గా ఎలాంటి క్రేజ్ సంపాదించిందో అందరికీ తెలిసిందే. ఈ ఫ్రాంచైజీలో ఇప్పటికే రెండు సినిమాలు వచ్చాయి. రెండు కూడా ఇండియన్ బాక్సాఫీస్ దగ్గర సూపర్ సక్సెస్ అందుకున్నాయి. ఇక ఇప్పుడు ఈ సిరీస్‌లో రానున్న మూడో సినిమా కోసం యావత్ ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా చూస్తున్నారు.

\'అవతార్ : ఫైర్ అండ్ యాష్' టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమాపై సినీ ప్రేమికుల్లో సాలిడ్ అంచనాలు క్రియేట్ అయ్యాయి. ఇక ఈ సినిమాకు సంబంధించిన టీజర్, ట్రైలర్స్ ఇప్పటికే ప్రేక్షకుల్లో అంచనాలను రెట్టింపు చేశాయి. కాగా, ఈ సినిమా కోసం ఇండియన్ ప్రేక్షకులు సైతం ఎంతో ఆతృతగా చూస్తున్నారు. దీనికి నిదర్శనంగా ప్రముఖ ఆన్‌లైన్ టికెట్ బుకింగ్ ప్లాట్‌ఫామ్ బుక్ మై షోలో ఈ సినిమాకు ఏకంగా 1.2 మిలియన్ మంది ప్రేక్షకులు తమ ఇంట్రెస్ట్‌ను కనబరిచారు.

# నన్ను నమ్మొద్దు..



ఈ మధ్య సెలబ్రిటీల పేర్లతో మోసాలు జరగడం మనం చూస్తూనే ఉన్నాం. హీరోయిన్లు, హీరోల పేర్లతో ఫేక్ ఐడీలు క్రియేట్ చేసి మోసాలకు పాల్పడుతున్నారు. రీసెంట్ గానే అదితిరావు హైదరీ పేరుతో ఇలాంటి ఫేక్ ఐడీని క్రియేట్ చేయగా.. ఆమె వెంటనే అలర్ట్ అయి బయట పెట్టేసింది. తాజాగా స్టార్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ గురించి కూడా ఇలాంటి ఫేక్ ఐడీని క్రియేట్ చేశారు. ఈ విషయాన్ని రకుల్ స్వయంగా సోషల్ మీడియా ద్వారా తెలిపింది. తన పేరుతో ఎవరో వాట్సాప్ అకౌంట్ క్రియేట్ చేసినట్టు తెలిపింది.ఆ స్క్రీన్ షాట్ ను కూడా పంచుకుంది. 'ఎవరో ఒకరు నా పేరుతో ఫేక్ వాట్సాప్ అకౌంట్ క్రియేట్ చేసినట్టు నా దృష్టికి వచ్చింది. ఆ అకౌంట్ నుంచి చాలా మందికి మెసేజ్ లు పంపి మోసం చేయాలని చూస్తున్నారు. అది నా అకౌంట్ కాదు. దీన్ని అందరూ గుర్తించి మీకు ఆ నెంబర్ నుంచి మెసేజ్ వస్తే బ్లాక్ చేయండి' అంటూ కోరింది రకుల్ ప్రీత్ సింగ్. ఆమె చేసిన పోస్ట్ క్షణాల్లోనే వైరల్ అవుతోంది. రకుల్ ప్రస్తుతం బాలీవుడ్ లో వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉంటున్న సంగతి మనకు తెలిసిందే కదా.

# 'వారణాసి' పై లేటెస్ట్ బజ్..



సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా ప్రియాంక చోప్రా హీరోయిన్ గా దర్శకుడు రాజమౌళి తెరకెక్కిస్తున్న గ్లోబల్ సెన్సేషన్ సినిమానే వారణాసి. జస్ట్ కాన్సెప్ట్ ట్రైలర్ తోనే ప్రపంచాన్ని తిరిగి చూసేలా అనౌన్స్ చేసిన ఈ సినిమా ఇప్పుడు శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. మరి ఈ సినిమాపై లేటెస్ట్ బజ్ వినిపిస్తోంది. ప్రస్తుతం జక్కన్న కీలక సన్నివేశాలు గత కొన్ని రోజుల నుంచి తెరకెక్కిస్తున్నారట. సమాచారం ప్రకారం మహేష్ బాబుకి చెందిన చిన్ననాటి సన్నివేశాలు ఇందులో తెరకెక్కిస్తున్నట్టు ఇప్పుడు టాక్. సో మొత్తానికి వారణాసి చిత్రాన్ని జక్కన్న మంచి ప్యాకెడ్ గా ఫ్యాన్స్ కి ట్రీట్ ఇచ్చేలా తెరకెక్కిస్తున్నారని తెలుస్తోంది. ఇక ఈ సినిమాకి కీరవాణి సంగీతం అందిస్తున్నారు అలాగే 2027 వేసవి కానుకగా విడుదల ప్లాన్ చేస్తున్నారు.

# బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు

**బజార్‌హత్నూర్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**

గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పేర్కొన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని నేరేడుగొండ, బజార్‌హత్నూర్ మండలలో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. ముం దుగా మారుమూల గ్రామమైన దాబాడీ గ్రామాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామంలోని హనుమాన్ ఆలయాన్ని దర్శించుకొని పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గ్రామంలో నెలకొన్న ఇండ్ల సమస్య, డ్రైనేజి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. అదేవిధంగా నేరడిగొండ మండ లం రాజురాలో 54 ఇందిరమ్మ ఇళ్ల మం జూరు పత్రాలను, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కులను



ఎమ్మెల్యే అందజేశారు. ఇందిరమ్మ చీరలను సైతం మహిళలకు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి పత్రాలను అందించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

మాట్లాడుతూ.. గ్రామానికి అతిపెద్ద సమస్య రోడ్డు అని తనను సంప్రదించినప్పుడు గ్రామానికి తాత్కాలిక రోడ్డు కొరకు రూ. 10 లక్షలు మంజూరు చేసి రోడ్డు పనులు పూర్తి చేయించడం జరిగిందన్నారు. గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.2 కోట్ల 50 లక్షలు మంజూరు చేయించడం జరిగిందన్నారు. అదే విధంగా నియోజకవర్గంలోని అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా తన వంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ శ్యాం సుందర్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన పోలీసులు

**రెబ్బెన, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**

జిల్లా ఎస్పీ నితిక పంత్, ఎఎస్పీ చిత్తరంజన్ ఆదేశాల మేరకు మంగళవారం రెబ్బెన మండలంలోని గోందు గూడ గ్రామంలో 'పోలీసులు మీకోసం' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రెబ్బెన సీఐ సంజయ్, ఎస్ఐ వెంకటకృష్ణ ఆధ్వర్యంలో వృద్ధులకు 60 దుప్పట్లు పంపిణీ చేశారు. శాంతి భద్రతలతో పాటు సామాజిక సేవకూ పోలీసులు ప్రాధాన్యం ఇస్తున్నారని, అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం అందించి సహకరించాలని కోరారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి విద్య కీలకమని, నిషేధిత పంటలు సాగు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మహిళల అభ్యునతికి ప్రభుత్వం కృషి

### ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్



**కుభీర్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**

మహిళల అభ్యునతికి ప్రభుత్వం కృషి చేస్తుందని ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన కుభీర్ రైతు వేదికలో చీరల పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతితిగా హాజరై డ్వాక్రా మహిళలకు చీరలలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్క మహిళకు ఇందిరమ్మ చీరలను పంపిణి చేయడం జరుగుతుంది. అక్కడి నుంచి ప్రభుత్వ ఉన్నాత పాఠశాలలో నూతనంగా నిర్మించే భవిత కేంద్రనికి 10లక్షల నిధులు, జూనియర్ కళాశాల నిర్మాణానికి 56లక్షలతో నిర్మించే ముడు గదుల కు భూమి పూజ చేశారు. పనులను నాణ్యతతో చేపట్టి విద్యార్థులకు త్వరగా అందించేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చెర్మన్ కళ్యాణ, ఆత్మ కమిటీ చెర్మన్ సిద్ధం వేవేకానంద్ మాజీ ఎంపీపీ విఠల్, నగేష్ బీజేపీ మండల అధ్యక్షులు ఏశాల దత్తత్రి ఎంపీడీఓ సాగర్ రెడ్డి తహసీల్దార్ శివరాజ్ ఎస్ఓ వాణిశ్రీ ఐకేపీ సీసీలు మహిళలు మండల నాయకులు ఉన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**నర్సాపూర్ (జి), నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**

అంజని తండా గ్రామానికి చెందిన చవాన్ గణేష్ (50) కుటుంబంతో కలిసి కుస్లీ గ్రామంలో నివాసం ఉంటున్నాడు. సోమవారం ఇంట్లో గొడవ జరగడంతో బయటకు వెళ్లిపోయిన గణేష్, మంగళవారం ఉదయం గ్రామ శివారులో పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య లలిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ గణేష్ తెలిపారు.



## 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించే వరకు పోరాటం



**ఆదిలాబాద్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చిక్కాల దత్తు డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు ప్రకటించేంత వరకు తమ పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ విషయమై మంగళవారం ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట బీసీల పోరాట దీక్ష చేపట్టారు. బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు పెంచడానికి పార్లమెంట్లో రాజ్యాంగ సవరణ చేసి, 9వ షెడ్యూల్లో చేర్చాలని అద్యక్షుడు దత్తు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేస్తుందని పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కలాల శ్రీనివాస్, గౌరవాధ్యక్షులు నర్సాగౌడ్, నాయకుల అంజు, అశోక్, శివయ్య, విజయ్, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

**జన్నారం, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**

గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని సీపీఐ(ఎం) జన్నారం మండల కార్యదర్శి కొండగుర్ల లింగన్న అన్నారు. మంగళవారం జన్నారం మండల కేంద్రంలోని సుందర మంగళవారం జన్నారం మండల కేంద్రంలోని సుందరయ్య నగర్ కాలనీలో సీపీఐ(ఎం), వ్యవసాయ కార్మిక సంఘం శాఖ సమావేశం మగ్గిడి జయ అధ్యక్షతన నిర్వహించారు. ఈ శాఖ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) జన్నారం మండల కార్యదర్శి కొండగోర్ల లింగన్న, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే అబ్దుల్లా హాజరై స్థానిక సమస్యలపై చర్చించారు. కాలనీలో ముఖ్యంగా మురికి కాలువలు లేక వార్డులన్నీ కంపు కొడుతున్నాయి అన్నారు. రోడ్డు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారులు స్పందించి వెంటనే పరిష్కారంచాలని కోరారు.





## బీసీ రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతే ఎన్నికలకు వెళ్లాలి

**ఆసిఫాబాద్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**

బీసీలకు ప్రకటించిన విధంగా 42 శాతం రిజర్వేషన్ ఇచ్చాకే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మలను దహనం చేసేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ పేరుతో కాంగ్రెస్, బీజేపీ లు బీసీలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని వాపోయారు. ప్రభుత్వం ముందు ప్రకటించిన విధంగా కేంద్రంపై ఒత్తిడి తెచ్చి.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు.

## నేటి నుంచి నస్పూర్‌లో జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

**నస్పూర్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**


నస్పూర్ పట్టణం సీసీ సీలోని ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్‌లో బుధవారం నుంచి జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన-2025-26, ఇన్‌స్పైర్ అవార్డు ప్రదర్శన -2024 -25 సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభం కానుంది. ఈ నెల 26 నుంచి 28 వరకు వివిధ రకాల ప్రదర్శనలు నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన అన్ని ఏర్పాట్లును జిల్లా విద్యాశాఖ అధికారులు పూర్తి చేశారు. సీసీసీలోని ప్రైవేట్ పాఠశాల వేధికగా నిర్వహించే బాల వైజ్ఞానిక ప్రదర్శనకు విద్యా శాఖ ఆధ్వర్యంలో 18 కమిటీలను ఏర్పా టు చేసి ఏర్పాట్లు చేపట్టింది. ప్రదర్శనలు, సెమినార్, అథితుల ఆహ్వానం, రిజిస్ట్రేషన్, బాల బాలికల వసతి, క్రమ శిక్షణ, ఆహ్వాన వేదిక నిర్వహన, ఆరోగ్య, ప్రథమ చికిత్స బహుమతుల పంపిణీ, తదితర సౌకర్యాల నిర్వహణ బాధ్యతల కమిటీలకు అప్పగించారు. బుధవారం సీసీసీలో ప్రారంభం కానున్న జిల్లా స్థాయి బాల వైజ్ఞా నిక ప్రదర్శనకు జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు విద్యార్థులు హాజరు కానున్నారు. నస్పూర్‌లో బుధవారం నుంచి ప్రారంభమైయ్యే జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనకు సంబంధించిన ఏర్పాట్లపై మంగళవారం సన్నాహాక సమావేశం డీఈవో యాదయ్య ఆధ్వర్యంలో జరిగింది. ప్రదర్శన నిర్వహణ సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై సమావే శంలో చర్చించారు. ఉపాధ్యాయులు, ప్రదర్శనలు, సెమినర్ నిర్వ హించడం, ఫిజికల్ డైరెక్టర్ల ద్వారా క్రమ శిక్షణ, పర్యవేక్షణ, విద్యార్థుల భద్రత, తదితర అంశాలపై సూచనలు సలహాలను ఇచ్చారు.

## ఇందిరమ్మ చీరలు పకడ్బందీగా పంపిణీ చేయాలి



**ముథోల్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**

ముథోల్ నియోజకవర్గంలో ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీని పగడ్బందీగా మహిళా లబ్ధిదారులకు అందించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదే అని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన ముథోల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో మంగళవారం ముథోల్, బాసర, తానూర్ మండలాలకు చెందిన మహిళ లబ్ధిదారులకు ఐకేపి ఆధ్వర్యంలో చీరలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన చీరల పంపిణీ పథకంను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గ్రామాల్లో సకాలంలో చీరాలను పంపిణీ చేయాలని సూచించారు. చీరల పంపిణీలో అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదుగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముథోల్, బాసర, ఎంపిడిఓ లవన్ కూమార్, దేవేందర్ రెడ్డి, ఎపియంలు గురు చరణ్, అశోక్, సులోచన, బిజెపి మండల అధ్యక్షుడు కోరి పోతన్న, నాయకులు నర్సగౌడ్, సాంవ్లీ రమేష్, ధర్మపురి సుదర్శన్, వెంకళ రావ్, సతీష్ రెడ్డి, తాటివార్ రమేష్, లడ్డు పోతన్న, మహేందర్ రెడ్డి, రాంచందర్, కిష్టయ్య, శ్రీనివాస్, దేవోజీ భుమేష్ , జీవన్ , మహిళలు, తదితరులు పాల్గొన్నారు.




- ఎన్నికల నోటిఫికేషన్ షెడ్యూల్ విడుదల
- మొత్తం విడతల్లో పోలింగ్ నిర్వహణ
- డిసెంబర్ 11,14,17 తేదీల్లో ఎన్నికలు
- ఉ॥7 నుంచి మధ్యాహ్నం వరకు పోలింగ్
- అదే రోజు మధ్యాహ్నం కౌటింగ్, ఫలితాలు
- నాలుగు రోజుల తేడాతో 2,3 దశల్లో..
- అమలులోకి వచ్చిన ఎన్నికల కోడ్
- పల్లెల్లో మొదలైన ఎన్నికల సందడి..
- మహిళలు, యువతను ఆకర్షించేందుకు ఎత్తుకు పైఎత్తులు మొదులు

## ఆదిలాబాద్ జిల్లాలో...

సర్పంచ్ ఎన్నికలకు రంగం సిద్ధమైంది. మంగళవారం సాయంత్రం రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను విడుదల చేసింది. మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించబోతున్నట్లు పేర్కొంది. మొదటి విడత పోలింగ్ వచ్చేనెల 11న, రెండో విడత 14న, మూడో విడత 17న జరుగనుంది. ఓటింగ్ జరిగిన రోజునే ఓట్లను లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు. షెడ్యూల్ రావడంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. కాగా అన్ని గ్రామాల్లో ఎన్నికల సందడి మొదలైంది. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ ప్రక్రియ జరుగనుంది. పోలింగ్ జరిగిన రోజే మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్ జరుగనుంది. డిసెంబర్ 11న మొదటి విడత ఎన్నికలు, డిసెంబర్ 14న రెండో విడుత ఎన్నికలు, డిసెంబర్ 17న మూడో విడత ఎన్నికలు జరుగనున్నాయి. ఈనెల 27వ తేదీ నుంచి మొదటి దశ ఎన్నికలకు నామినేషన్లు ప్రారంభం కానున్నాయి. 30వ తేదీ నుంచి రెండో దశ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ, డిసెంబర్ 3వ తేదీ నుంచి మూడో విడత నామినేషన్ల స్వీకరణ జరుగనుంది. పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో పల్లెల్లో ఒక్కసారిగా ఎన్నికల సందడి నెలకొంది. ఆదిలాబాద్ జిల్లాలో మూడు విడతల పోలింగ్ షెడ్యూల్ ఆదిలాబాద్ జిల్లాలో షెడ్యూల్డ్ ఏరియాలో ఎస్టీ వర్గాలకే రిజర్వేషన్లు ఖరారు చేయగా మిగిలిన స్థానాల్లో బీసీ డెడికేషన్ కమిటి ఇచ్చిన నివేదిక ప్రకారం రిజర్వేషన్లు కేటాయించారు. ఆదిలాబాద్ జిల్లాలో మొదటి విడతగా నిర్వహించే ఎన్నికల కోసం 1408 పోలింగ్ స్టేషన్లు, రెండవ విడత జరిగే ఎన్నికల కోసం 1260 పోలింగ్ బూత్‌లు, మూడో విడత 1220 పోలింగ్ స్టేషన్లను గుర్తించారు. ఆదిలాబాద్ జిల్లాలో 473 సర్పంచ్ స్థానాలుండగా మొదటి విడతలో 166 పంచాయతీలకు, రెండవ విడతలో 156 గ్రామ పంచాయతీలు, మూడవ విడతలో 151 పంచాయతీల్లో పోలింగ్ ప్రక్రియ కొనసాగనుంది. ఈజిల్లాలో 3870 వార్డులకు గాను మొదటి విడత 1390 వార్డులు, రెండవ విడత 1260, మూడవ విడత 1220 వార్డు స్థానాల్లో ఎన్నికలు నిర్వహించేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో మొత్తం 3888 పోలింగ్ స్టేషన్లను గుర్తించారు. ఆదిలాబాద్ జిల్లాలోని మొదటి విడతలో ఇంద్రవెల్లి, ఉట్నూర్, నార్నూర్, గాదిగూడ, ఇచ్చోడ, రెండవ విడతలో ఆదిలాబాద్ రూరల్, మావల, బేల, జైనథ్, సాత్నాల, బోరజ్, తాంసి, భీంపూర్, మూడవ విడతలో బోథ్, సొనాల, బజార్‌హత్నూర్, నేరడి గొండ, గుడిహత్నూర్, తలమడుగు మండలాల్లో సర్పంచ్ వార్డు స్థానాలకు పోలింగ్ జరగనుంది.

## నిర్మల్ జిల్లాలో...

నిర్మల జిల్లాలో 400ల గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి.. మంగళవారం రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేయడంతో జిల్లాలోని 400ల గ్రామ పంచాయతీల ఎన్నికలకు కావాల్సిన ఏర్పాట్లలో జిల్లా అధికారయంత్రాంగం నిమగ్నమైంది. ఇప్పటికే రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి కాగా ఇక మిగిలింది మొదటి విడత, రెండో విడత, మూడో విడతలో జరిగే గ్రామపంచాయతీలను ఎంపిక చేయాల్సి ఉంది.

**మొదటి విడతలో 6 మండలాల్లో ఎన్నికలు..**

మొత్తం వార్డులు 1072 ఉన్నాయి. ఖానాపూర్ మండలంలో 25 గ్రామపంచాయతీ లు ఉండగా అందులో 192వార్డులు, పెంబిలో 24 గ్రామపంచాయతీల్లో వార్డులు 152, కడెం మండలంలో 29 గ్రామపంచాయతీల్లో 142 వార్డులు, దస్తూరాబాద్ 13 గ్రామపంచాయతీలకు 102 వార్డులు, మామడ మండలంలో 27 గ్రామపంచాయతీ లకు 222 వార్డులు, లక్ష్మణచాంద 18 గ్రామపంచాయతీలకు 162 వార్డులు ఉన్నాయి. మొత్తం 136 గ్రామపంచాయతీలకు మొత్తం వార్డులు 1070, అలాగే పోలింగ్ స్టేషన్లు 1070 ఉన్నాయి.

**రెండో విడతలో...**

వచ్చేనెల 14న 7 మండలాల్లో ఎన్నికలు జరుగనున్నాయి. నిర్మల్ గ్రామపంచాయతీ 20, వార్డులు 170 ఉన్నాయి. సోన్ మండలంలో 14 గ్రామపంచాయతీలు 132 వార్డులు, సారంగాపూర్ మండలంలో 32 గ్రామ పంచాయతీలు 282 వార్డులు, దిలావర్ పూర్ మండలంలో 12 గ్రామపంచాయతీలు 108 వార్డులు, నర్సాపూర్ (జి) మండలంలో 13 గ్రామపంచాయతీలు 120వార్డులు ఉన్నాయి. లోకేశ్వరం మండలంలో 25 పంచాయతీలు 224 వార్డులు, కుంటాల మండలంలో 15 గ్రామపంచాయతీలు 134 వార్డులు ఉన్నాయి.

**మూడో విడతలో జరుగనున్న గ్రామపంచాయతీలు...**

భైంసా మండలంలో 30 గ్రామపంచాయతీలు 258 వార్డులు ఉండగా, కుభీర్ మండలంలో 42గ్రామ పంచాయతీలు 344 వార్డులు, తానూర్ మండలంలో 32 గ్రామపంచాయతీలు 268 వార్డులు, ముథోల్ మండలంలో 19 గ్రామపంచాయ తీలు 166 వార్డులు, బాసర మండలంలో 10 గ్రామపంచాయతీలు, 90 వార్డులు ఉన్నాయి. మొత్తం 133 గ్రామపంచాయతీలు 1126 వార్డులు, 1126 పోలింగ్ బూత్లు, మొత్తం మూడు విడతల్లో 400ల గ్రామపంచాయతీలకు గాను 3,368 వార్డులు, 3368 ఎన్నికలు జరుగనున్నాయి.

**నిర్మల్ జిల్లాలో 4,46,219 మంది ఓటర్లు..**

నిర్మల్ జిల్లాలో 400ల గ్రామపంచాయతీలకు వచ్చేనెల జరుగనున్న పంచాయతీ ఎన్నికల్లో 3,368 వార్డులకు గాను మొత్తం ఓటర్లు 4,46,219 మంది ఓటర్లు ఉన్నారు. మహిళలు 2,33,687, పురుష ఓటర్లు 2,12,517, ఇతరులు 15 మంది ఓటర్లు ఉన్నారు. మొత్తం బ్యాలెట్ బాక్సులు 3798 ఎన్నికలకు ఉపయోగించనున్నారు.

## కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ...

గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషన్ మంగళవారం రాత్రి ప్రకటిం చింది ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ రాణి కుముదిణి ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేశారు. జిల్లాలో మొత్తం మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. మొదటి విడత డిసెంబరు 11న, రెండో విడత డిసెంబరు 14న, మూడో విడత డిసెంబరు 17న పోలింగ్ నిర్వహించనున్నారు. జిల్లాలో మంగళవారం నుంచే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినట్లు పేర్కొన్నారు.

**మొదటి దశలో జరిగే మండలాలు...**

వాంకిడి, కెరమెరి, జైనూరు, సిర్పూర్(యూ), లింగాపూర్ మండలాల్లోని 114 గ్రామపంచాయతీలు, 944 వార్డు స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి.

**రెండో దశలో జరిగే మండలాలు...**

బెజ్జూరు, దహెగాం, చింతలమానేపల్లి, కౌటాల, పెంచికల్‌పేట, సిర్పూర్(టి) మండలాల్లోని113 గ్రామ పంచాయతీలు, 992 వార్డులకుఎన్నికలు జరుగనున్నాయి.

**మూడో దశలో జరిగే మండలాలు...**

ఆసిఫాబాద్, రెబ్బెన, తిర్యాణి, కాగజ్‌నగర్ మండలాల్లోని 108 గ్రామ పంచాయతీలు, 938 వార్డు స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి.

**జిల్లాలో 2,874 వార్డులు..**

జిల్లాలో 335 గ్రామపంచాయతీ పరిధిలో 2,874 వార్డులు ఉన్నాయి. జిల్లాలోని 15 మండలాల్లో మొత్తం 3, 53,895 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 1,76,606 మంది పురుషులు, 1,77,269 మంది మహిళలు, 20 మంది ఇతరులు ఉన్నారు. జిల్లా అధికార యంత్రాంగం ఇప్పటికే పంచాయతీలు, వార్డుల వారిగా ఓటరు జాబితాను ప్రకటించింది. గతంలో బీసీలకు 42 శాతం ప్రతిపాది కంగా రిజర్వేషన్లు ఖరారు చేయగా జిల్లాలోని 335 గ్రా మపంచాయతీలలో 198 ఎస్టీలకు, 32 ఎస్సీలకు, 67 బీసీలకు, 38 జనరల్ స్థానాలకు రిజర్వేషన్లను కేటా యించారు. అలాగే 2,874 వార్డు స్థానాలకు గాను 1,292 ఎస్టీలకు, 226 ఎస్సీలకు, 534 బీసీలకు, 822 జనరల్ స్థానాలకు రిజర్వేషన్ల ఖరారయ్యాయి. గతంలో కంటే బీసీ స్థానాలు తగ్గాయి. గత ఎన్నికల్లో బీసీలకు 33 స్థానాలు కేటాయిస్తే ఈసారి ఆ సంఖ్య 20కి తగ్గింది. 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం బీసీ సామాజికవర్గం ఆందోళనలు చేస్తుంటే ఈసారి స్థానాలు మరిన్ని తగ్గడంతో చర్చనీయాంశంగా మారింది.

**నామినేషన్ల షెడ్యూల్ ఇలా...**

**మొదటి దశలో..**

నవంబరు 27 నుంచి 29 వరకు నామినేషన్ల స్వీకరణ 30న పరిశీలన, అర్హుల జాబితా డిసెంబరు 1న అప్పీల్, 2న డిస్‌పోషల్, 3న విత్ డ్రా, తుది జాబితా 11న పోలింగ్, కౌంటింగ్.

**రెండో దశలో..**

నవంబరు 30 నుంచి డిసెంబరు 2 వరకు నామినేషన్ల స్వీకరణ, 3న పరిశీలన, అర్హుల జాబితా, 4న అప్పీల్, 5న డిస్‌పోషల్, 6నవిత్‌డ్రా, 14న పోలింగ్, కౌంటింగ్

**మూడో దశలో ..**

డిసెంబరు 3 నుంచి 5 వరకు నామినేషన్ల స్వీకరణ, 6న స్క్రూటిని, అర్హుల జాబితా, 7న అప్పీల్, 8న డిస్‌పోషల్, 9న విత్ డ్రా, అర్హుల జాబితా, 17 పోలింగ్.

## మంచిర్యాల జిల్లాలో...

జిల్లాలో 306 సర్పంచ్ వాటి పరిధిలోగల 2680 వార్డులకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. సర్పంచ్ స్థానాల్లో బీసీలకు 23, ఎస్సీలకు 117, ఎస్టీ లకు 29, జనరల్‌కు 137 స్థానాలను కేటాయించారు. వార్డు సభ్యుల్లో స్థానాల్లో ఎస్సీలకు 803, ఎస్టీలకు253, బీసీలకు334, జనరల్ కేటగిరీకి1290 స్థానాలకు కేటాయించారు.

**మొదటి విడత ఎన్నికలు....**

గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికలకు సంబంధించి ఈ నెల 27 నుంచి నామినేషన్లు స్వీకరణ ప్రారంభం కానుండగా, అదే రోజు ఓటర్ల జాబితా ప్రదర్శన, 29న నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ, 30న నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటైన అభ్యర్థుల జాబితా విడుదల, డిసెంబరు 1న అప్పీళ్లకు గడువు, 2న అప్పీళ్ల పరి ష్కరణ, 3న నామినేషన్ల ఉపసంహరణ గడువు, అభ్యర్థుల తుది జాబితా విడుదల, 11న ఎన్నికల నిర్వహణ, ఓట్ల లెక్కింపు, ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహణ.

**రెండో విడుత..**

30న నామినేషన్లు స్వీకరణ ప్రారంభం, ఓటర్ల జాబితా ప్రదర్శన, డిసెంబరు 2న నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ, 3న నామినేషన్ల పరిశీలన, 4న అప్పీళ్లకు గడువు, 5న అప్పీళ్ల పరిష్కరణ, 6న నామినేషన్ల ఉపసంహరణ.

**మూడో విడుత...**

డిసెంబరు 3వ తేదీన నామినేషన్లు స్వీకరణ ప్రారంభం, ఓటర్ల జాబితా ప్రదర్శన, 5న నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ, 6న నామినేషన్ల పరిశీలన.

**మండలాల వారీగా ఎన్నికలు...**

సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు జిల్లాలోని వివిధ మండలాల్లో మూడు విడుతల్లో మొత్తం 306 గ్రామ పంచాయతీలు, 2,680 వార్డు సభ్యులకు నిర్వహించనున్నారు. మొదటి విడుతలో మంచిర్యాల నియోజక వర్గంలోని దండేపల్లి, హాజీపూర్, జన్నారం, లక్సెట్టిపేట మండలాల్లోని 90 గ్రామ పంచాయతీలు, 816 వార్డు సభ్యులకు ఎన్నికలు నిర్వహించనుండగా, రెండో విడతలో బెల్లంపల్లి, భీమిని, కన్నెపల్లి, కాసిపేట, నెన్నెల, తాండూరు, వేమనపల్లి 114 గ్రామ పంచాయతీలు, 996 వార్డు సభ్యుల ఎన్నికలు నిర్వ హిస్తారు. మూడో విడుతలో చెన్నూరు నియోజక వర్గంలోని భీమారం, చెన్నూరు, జైపూరు, కో టపల్లి, మందమర్రి మండలాల్లోని 102 గ్రామ పంచాయతీలు, 868 వార్డు సభ్యుల ఎన్నికలు నిర్వహించనున్నారు.





# ఉసిరి

ఉసిరికాయలు ఈ సీజన్‌లో ఎక్కువగా దొరుకుతాయి. మన శరీరానికి ఉసిరి చేసే మేలు అంతా ఇంతా కాదు. పులుపుని ఇంటిపేరుగా చేసుకున్న ఉసిరిని కొంచెం కొంచెం కొరికి తింటూ మధ్య మధ్యలో నీళ్లు తాగుతుంటే భలే బాగుంటుంది. ఉసిరితో వెరైటీ వంటలు చేస్తే.. ఆ రుచికి ఎవరికైనా నోరూరాల్సిందే. అందుకే మీకోసం ఉసిరి స్పెషల్స్..

## ఉసిరి జామ్

**కావల్సినవి**

ఉసిరి తురుము: ఒక కప్పు
నీళ్ళు: పావు కప్పు
చక్కెర: ఒకటిన్నర కప్పు
యాలకుల పొడి: అర టీస్పూను
దాల్చిన చెక్క: మీడియం సైజు ముక్క

**తయారీ**

అడుగు మందంగా ఉన్న గిన్నెలో ఉసిరి తురుము, చక్కెర , నీళ్ళు తీసుకొని.. చక్కెర కరిగే వరకు ఉడికించాలి. లేత తీగపాకం వచ్చే ముందు మంట తగ్గించి యాలకుల పొడి, దాల్చిన చెక్క వేసి మరో మూడు నిమిషాలు ఉంచాలి. తర్వాత గిన్నెను దించేయాలి. ఇపుడు మిశ్రమం చల్లారిన తర్వాత దాల్చిన చెక్క తీసేసి, గాజు సీసాలో పోసి ఫ్రిజ్‌లో పెట్టాలి. దీనిని కావాల్సినపుడు బ్రెడ్‌తో తినోచ్చు. అంతేకాకుండా పరగడుపున అర టీస్పూన్ డైరెక్ట్ తీసుకున్నా కూడా ఆరోగ్యానికి మంచిది.



## ఉసిరి రసం

**కావల్సినవి**

ఉసిరికాయలు: 6 , పసుపు: అర టీస్పూను, ఉప్పు : తగినంత, టొమోటో (పెద్దది) : 1, అల్లం ముక్కలు : పావు టీస్పూన్, పుదీనా ఆకులు : 10 - 15, కొత్తిమీర : కొంచెం, పచ్చిమిర్చి: 2 , మిరియాలు: అరటీస్పూను, జీలకర్ర: ఒక టీస్పూను, కరివేపాకు: రెండు రెబ్బలు, ఇంగువ: చిటికెడు, ఆవాలు : ఒక టీస్పూను, నూనె: 2 టీస్పూన్లు, ఎండుమిర్చి : 2

**తయారీ**

ముందు గిన్నెలో రెండు కప్పులు నీళ్లు, ఉసిరి కాయలు వేసి తక్కువ మంటపై ఉడికించి పక్కన పెట్టుకోవాలి. టొమోటో, అల్లం, పుదీన ఆకులు, కొత్తిమీర, పచ్చిమిర్చి, జీలకర్ర, మిరియాలు కలిపి మెత్తగా పేస్ట్ చేయాలి. ఇపుడు ముందే ఉడికిన ఉసిరి కాయల్లో ఇంకొన్ని నీళ్లు, పసుపు వేసి తక్కువ మంటపై మళ్లీ ఉడికించాలి. అందులో ముందు చేసుకున్న పేస్ట్, తగినంత ఉప్పు వేసి కలపాలి. కావాలనుకుంటే ఇంకొన్ని నీళ్లు పోసుకుని ఉసిరి కాయలు తెర్లిన తర్వాత దించేయాలి. ఇపుడు పాన్‌లో నూనె వేడిచేసి ఆవాలు, ఇంగువ, ఎండుమిర్చి వేసి తాలింపు పెట్టి ఉసిరి రసంలో కలపాలి.



## ఉసిరి క్యాండీ

**కావాల్సినవి**

ఉసిరి కాయలు : కిలో, బీట్‌రూట్ : సగం గడ్డ (ఇది కలర్ కోసం.., చక్కెర : 3 కప్పులు, ఉప్పు : 1 టీస్పూన్ మిరియాలు: 1 టీస్పూన్, బ్లాక్ సాల్ట్ : 1టీస్పూన్

**తయారీ**

ఉసిరి కాయలు మరీ పచ్చిగా కాకుండా కొంచెం పసుపు రంగు వచ్చినవి తీసుకోవాలి. వాటిని బాగి కడిగి తురమాలి. ఇపుడు ఒక గిన్నెలో ఉసిరి తురుము, బీట్‌రూట్ రసం, చక్కెర , బ్లాక్ సాల్ట్, ఉప్పు, మిరియాలు వేసి బాగా కలపాలి. ఇపుడు ఆ మిశ్రమాన్ని వెడల్పాటి ప్లేటులో పోసి నాలుగైదు రోజులు ఎండలో పెట్టాలి (తడి పోయే వరకు). బాగా ఎండి డ్రై అయిన తర్వాత గాజు సీసాలో పెట్టుకుంటే సంవత్సరం పాటు నిల్వ ఉంటాయి.





## ఉసిరి, క్యారెట్ జ్యూస్

**కావాల్సినవి**

ఉసిరి కాయలు : 2
క్యారెట్ : 2
దానిమ్మ గింజలు : అర కప్పు
అల్లం : కొంచెం
తేనె : 1 టేబుల్ స్పూన్

**తయారీ**

ఉసిరికాయలు గింజలు తీసి ముక్కలు చేయాలి. ఇపుడు క్యారెట్ ముక్కలు, ఉసిరి, దానిమ్మ గింజలు, అల్లం కలిపి మెత్తగా మిక్సీ పట్టాలి. ఈ మిశ్రమంలో కావాలనుకుంటే కొంచెం నీళ్లు పోసుకోవచ్చు. జ్యూస్ అయిన తర్వాత తేనె కలిపి సర్వ్ చేయాలి. బ్రేక్‌ఫాస్ట్‌లో గానీ, స్నాక్‌గా గానీ ఈ జ్యూస్ తాగొచ్చు. పిల్లలకు చాలా మంచిది.

## ఉసిరి పచ్చడి

**కావాల్సినవి**

ఉసిరి కాయలు : 100 గ్రాములు (గింజెలు తీసేసి ముక్కలు చేయాలి)
మెంతులు: 1 టీస్పూన్
ఆవాలు : 1 టీస్పూన్
కారం : 1 టీస్పూన్
ఇంగువ : కొంచెం
ఉప్పు : తగినంత
నూనె : 2 టీస్పూన్లు
పసుపు : కొంచెం

**తయారీ**

ఉసిరికాయల్ని ఉడికించి గింజలు తీసేయాలి. పాన్‌లో నూనె వేడి చేసి ఆవాలు, మెంతులు, ఇంగువ, కారం, పసుపు వేసి వేయించాలి. తర్వాత అందులో ఉడికించిన ఉసిరికాయ ముక్కలు వేసి బాగా కలిపి ఐదు నిమిషాల తర్వాత దించేయాలి. ఈ పచ్చడి రెండు వారాలు నిల్వ ఉంటుంది. అన్నంలో గానీ, సాంబార్‌తో సైడ్ డిష్‌గా బాగుంటుంది.






# పత్తి రైతుపై మరో పిడుగు

■ క్వింటాలుకు రూ.50 తగ్గిస్తూ సీసీఐ నిర్ణయం

ఆదిలాబాద్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)
మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా మారింది పత్తి రైతుల పరిస్థితి. సీసీఐ ఇప్పటికే తేమ పేరిట కొర్రీలు పెడుతుండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా మద్దతు ధరలో క్వింటాలుకు రూ.50 కోత విధిస్తూ తీసుకున్న నిర్ణయంపై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో చాలా మంది ధర పెరుగుతుందనే ఆశతో పత్తిని విక్రయించకుండా ఇళ్లలోనే నిల్వ ఉంచారు. అయితే తగ్గిన మద్దతు ధర ఈనెల 27 నుంచి అమలులోకి రానున్నట్లు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారులు చెబుతున్నారు. పత్తి పింజ పొడవుతగ్గడంతో ధరలో కోత విధించినట్లు పేర్కొంటున్నారు. అయితే సీసీఐ నిర్ణయంతో తమకు నష్టం వాటిల్లుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాణ్యత పేరిట ధరలో కోత అక్టోబర్ 24న ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో పత్తి కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. దాదాపు నెల రోజుల్లోనే సీసీఐ ధరలో కోత విధించింది. బోథ్, ఇంద్రవెల్లి, ఇచ్చోడ, జైనథ్ మార్కెట్ యార్డుల్లో ఈనెల 6న కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. ఇంత త్వరగా నాణ్యత పేరిట కోత విధించడంపై రైతులు భగ్గుమంటున్నారు. ఇప్పటికే పత్తికి మద్దతు ధర లభించడం లేదు. 8 నుంచి 12 శాతం తేమ ఉంటేనే సీసీఐ కొనుగోలు చేస్తోంది. ఇందులో 8 శాతం ఉన్న పత్తికి క్వింటాలుకు రూ.8110 చెల్లిస్తుండగా, ఆ తర్వాత 9 నుంచి 12 శాతం వరకు ఉంటే ధరలో కోత విధిస్తున్నారు. నెలరోజుల్లోనే నాణ్యత పేరిట కోత విధిస్తుండగా, రానున్న రోజుల్లో మరింత కోత ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రేపటి నుంచి మద్దతు ధర రూ.8,060 చెల్లిస్తుందని తెలిపారు. ఈనెల 27 నుంచి క్వింటాలు పత్తి ధర రూ.8,060తో కొనుగోలు చేయాల్సి ఉంటుంది. సీసీఐ వారు ఆదిలాబాద్ మార్కెట్ యార్డుకు వచ్చే పత్తిని శాంపిల్ చేశారు. ల్యాబు టెస్ట్ కోసం పంపించారు. పింజపొడవు 29.1 నుంచి 29.49 ఎంఎం తక్కువగా రావడంతో ధరలో కోత విధించారు. రైతులు ఇంటివద్దనే ఆరబెట్టి నాణ్యమైన పత్తిని మార్కెట్‌కు తీసుకురావాలని మార్కెటింగ్ ఏడీ గజానంద్ తెలిపారు.



## పిచ్చికుక్క దాడిలో ఎనిమిది మందికి గాయాలు

దహెగాం, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)
మండలంలోని కుంచవెల్లి గ్రామానికి చెందిన ఎనిమిది మందిపై మంగళవారం పిచ్చికుక్క దాడి చేసి గాయపరిచింది. గాయపడ్డ కుండవెల్లికి చెందిన లక్ష్మణాచారి, శంకరి, మమతక్క, పోచయ్య, భీమేశ్, రవికిరణ్, లక్ష్మి, రౌతు మల్లేశ్‌ను దహెగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా వారికి చికిత్స అందించారు. కాగా, పిచ్చి కుక్కల బెడద నుంచి తమను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

## బాలిక అదృశ్యం కలకలం

దండేపల్లి, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)



ఇంటి ముందు ఆడుకుంటున్న ఏడేళ్ల బాలిక మిస్సింగ్ ఘటన మండలంలో కలకలం రేపింది. మండలంలోని నంబాల గ్రామానికి చెందిన మేకల కాపరి శనిగారపు శేఖర్-రజిత దంపతుల కూతురు మహన్విత (7) సోమ వారం రాత్రి 7గంటల ప్రాంతంలో ఇంటిముందు ఆడుకుంది. కొద్దిసేపటి తర్వాత కనిపించక పోవ డంతో తల్లిదండ్రులు, స్థానికులు ఆమె ఆచూకీ కోసం చుట్టుపక్కల వెతికారు. పోలీసులకు సమాచారం ఇచ్చారు. లక్షెట్టిపేట సీఐ రమణమూర్తి, దండేపల్లి ఎస్సై తహసినోద్దీన్, పోలీసు సిబ్బంది నంబాల గ్రామానికి చేరుకుని బాలిక ఇంటికి వెళ్లి తల్లిదండ్రులు, స్థానికులతో మాట్లాడారు. బాలిక మిస్సింగ్‌పై అన్ని కోణాల్లో విచారణ చేపట్టారు. డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు నిర్వహించా రు. రాత్రి మంచిర్యాల ఏసీపీ ప్రకాశ్ నంబాలకు వెళ్లి ఘటనపై ఆరా తీశారు. రాత్రి వరకూ ఆచూకీ లభించలేదు.

## సోయా సంచుల చోరీ నిందితులకు రిమాండ్

కుభీర్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)
మండలంలోని రాజురా గ్రామంలో మంగళవారం లింగన్నకు చెందిన రెండు సోయా బస్తాలను ఎత్తుకెళ్ళిన్న ఇద్దరిని గ్రామస్తులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఎస్సై కృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. తానూర్ మండలం అంగిర్గా గ్రామానికి చెందిన జ్ఞానేశ్వర్, అదే గ్రామంలో కొంత కాలంగా ఉంటున్న మహారాష్ట్రకు చెందిన సాయినాథ్ సోమవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో లింగన్నకు చెందిన రెండు సోయా సంచులను దొంగిలించారు. వారు బైక్‌పై పారిపోతుండగా గ్రామస్తులు వెంబడించి పట్టుకుని పోలీసులకు అప్పగించారు. వారిపై కేసు నమో దు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై తెలిపారు. సోయా విత్తనాలు విలువ రూ.4,200 ఉంటుందని పేర్కొన్నారు.

## వడ్డీలేని రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

ఆదిలాబాద్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)



ప్రభుత్వ వడ్డీలేని రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆదిలాబాద్ రూరల్ ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్‌లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళలను వ్యాపారాల వైపు దారితీసి కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అందిస్తున్నదని తెలిపారు. జిల్లాకు కేటాయించిన 3.03 కోట్లు విలువైన రుణాలకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. రుణాలను వ్యక్తిగత అవసరాల కోసం కాకుండా వ్యాపారం కోసం వినియోగించాలని సంఘాలను సూచించారు. ఎస్‌హెచ్‌జీలను దత్తత తీసుకుని వ్యాపారాభివృద్ధికి మార్గనిర్దేశం చేస్తానని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ శ్యామలాదేవి మాట్లాడుతూ కు టుంబం, సమాజం అభివృద్ధి మహిళ ఆర్థిక స్థితిపై ఆధారపడి ఉంటుందన్నారు. కార్యక్రమంలో డిఆర్డీఓ రవీందర్, ఎంపీడీవో వంశీ కృష్ణ, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 2 నుంచి బాసర ట్రిపుల్‌ఐటీలో 'స్పిక్ మాకే'



ముథోల్ (బాసర), నవంబర్ 25 (ప్రభాత సమాచారం)
భారతీయ సంప్రదాయ కళలను యువతకు చేరువ చేయడంలో అగ్రగామిగా నిలిచిన 'స్పిక్ మాకే' తెలంగాణ రాష్ట్ర స్థాయి నాలుగో సమ్మేళనాన్ని డిసెంబర్ 2నుంచి 5వరకు బాసర ట్రిపుల్ ఐటీ వేదికగా నిర్వహించనున్నారు. ఇందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. దేశంలోని వివిధ ప్రఖ్యాత గురు పరంపరలకు చెందిన 70మంది దిగ్గజ కళాకారులు, శాస్త్రీయ సంగీత విద్వాంసులు, నృత్యకారులు పాల్గొననున్నారు. రాష్ట్రంలోని ఆయా పాఠశాలల నుంచి 300మందికిపైగా విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొనేందుకు నమోదు చేసుకున్నారు. వారికి గురుకుల శైలిలో నడిచే వర్క్‌షాప్‌లు, నాదయోగ సెషన్లు, హఠయోగ ప్రదర్శనలు, ప్రతిభావంతులైన కళాకారులతో సంభాషణలు తదితర కార్యాచరణలు అందుబాటులో ఉండనున్నాయి. సమ్మేళనం పోస్టర్‌ను వీసీ గోవర్ధన్, ఓఎస్డీ మురళీదర్శన్ ఆవిష్కరించారు. సీఏస్వో రాజేశ్, కోఆర్డినేటర్ రాకేష్ రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలి

నిర్మల్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)
ర్యాగింగ్‌కు పాల్పడి విద్యార్థులు బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని నిర్మల్ ఏఎస్పీ రాజేష్‌మీనా అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో యాంటీ ర్యాగింగ్‌పై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్‌ను నిర్మించడంలో కళాశాల క్యాంపస్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అలాంటి విద్యార్థి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్యార్థుల మధ్య స్నేహపూరిత వాతావరణం ఉండేలా చూసుకోవాలన్నారు. సీనియర్లు, జూనియర్లు అని కాకుండా సీనియర్లు జూనియర్లకు గైడ్‌గా వ్యవహరించాలని తెలిపారు. ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే డయల్ 100కు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై సంజీవ్, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో బాలికలకు బంగారు పతకాలు

మంచిర్యాల, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)



హైదరాబాద్‌లోని జింఖానా మైదానంలో మంగళవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి కాలేజీ స్కూల్ గేమ్స్ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో మంచిర్యాల విద్యార్థినులు ప్రతిభ కనబర్చారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన బాలికలు రెండు బంగారు పతకాలు సాధించినట్లు ఉ మ్మడి జిల్లా క్రీడల కార్యదర్శి బాబురావు తెలిపారు. సా రంగపూర్ ప్రభుత్వ జూనియర్ కళా శాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న పద్మవర్ధిని 77కిలోల విభాగంలో 125 కేజీల బరువు ఎత్తి మొదటి స్థానం సాధించినట్లు పేర్కొన్నారు. బాసర ట్రిపుల్ ఐటీలో మొదటిసంవత్సరం చదువుతున్న వడ్ల జాహ్నవి 69కిలోల విభాగంలో 117 కేజీల బరువు ఎత్తి బంగారు పతకం సాధించినట్లు తెలిపారు.



## ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావును కలిసిన డిప్యూటీ సీఎం భట్టి

మంచిర్యాల, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)
మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావును సోమవారం రాత్రి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దంపతులు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. కుమారుడు సూర్య విక్రమాదిత్య నిశ్చితార్థానికి రావాలని ఆహ్వానించారు. ఆసుపత్రిలో చికిత్స పొంది ఆరోగ్యంగా ఇంటికి విచ్చేసిన సందర్భంగా పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ కూడా ఎమ్మెల్యేను కలిసి శాలువాతో సన్మానించారు.

## ప్రైవేటు ఆస్పత్రుల్లో తనిఖీ

మంచిర్యాల, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)
మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రైవేటు ఆస్పత్రులు, హోమియో క్లినిక్‌లను తెలంగాణ మెడికల్ కౌన్సిల్ (టీజీఎంసీ) ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం తనిఖీ చేశారు. ఇటీవల మంచిర్యాలలోని రాఘవేంద్ర, శ్రీమాత పిల్లల ఆస్పత్రుల్లో వైద్యుల నిర్లక్ష్యం వల్ల ఇద్దరు చిన్నారులు చనిపోయారని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో తనిఖీలు నిర్వహించినట్లు టీజీఎంసీ సభ్యుడు శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోమియో క్లినిక్‌లు సైతం నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు సుప్రైరాన్ హోమియో, ఈస్తటిక్ క్లినిక్ (సౌందర్య) సేవలు, నిర్వహణ పద్ధతులపై వచ్చిన ఫిర్యాదు మేరకు తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. పూర్తి స్థాయి నివేదికను తెలంగాణ మెడికల్ కౌన్సిల్, డీఎంఅండ్‌హెచ్‌వోకు సమర్పించినట్లు పేర్కొన్నారు.

## ఉరేసుకుని మహిళ ఆత్మహత్య

వాంకిడి, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)



జీవితంపై విరక్తితో ఓ మహిళ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఎస్సై మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బంబార గ్రామానికి చెందిన నీలం శ్రీలత (31)కు ఐదేళ్ల క్రితం జగిత్యాలకు చెందిన వ్యక్తితో వివాహమైంది. కాగా, మనస్పర్ధల కారణంగా నెల రోజులకే విడాకులు తీసుకున్నారు. అప్పటినుంచి శ్రీలత తన తల్లి సత్తమ్మ వద్ద ఉంటోంది. గత ఆగస్టులో జైపూర్ మండలం కిష్టాపూర్‌కు చెందిన షేర్ల రంజిత్‌తో ఆమెకు పెళ్లి నిశ్చయమైంది. ఈ క్రమంలో రంజిత్ ఈ నెల 23న విషం తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. తనకు కాబోయే భర్త ఆత్మహత్య చేసుకోగా మనస్తాపానికి గురైన శ్రీలత సోమవారం రాత్రి 8గంటలకు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తల్లి సత్తమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# లేబర్ కోడ్‌లపై కార్మికుల కన్నెర్ర





- కేంద్రం తీసుకొచ్చి ఆ నాలుగింటినీ రద్దు చేయాలి
- బొగ్గు గనులు, ఓసీపీలపై నల్ల బ్యాడ్జీలతో నిరసన
- లేబర్ కోడ్ పత్రాలు దహనం చేసిన కార్మికులు

**శ్రీరాంపూర్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**

కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లపై సింగరేణి కార్మికులు, జేఏసీ నాయకులు కన్నెర్ర చేశారు. వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సింగరేణి వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టారు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా గనులు, డిపార్ట్‌మెంట్‌లు, ఓసీపీలపై సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ, విప్లవ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనలు తెలిపారు. సింగరేణీ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు, ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా, టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి, కేంద్ర కార్యదర్శి పానగంటి సత్తయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి పొగాకు రమేశ్, సీఐటీయూ అధ్యక్షుడు రాజారెడ్డి, ఉపాధ్యక్షుడు సదానందం, ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు శంకర్‌రావు, ప్రధాన కార్యదర్శి ఏనగు రవీందర్‌రెడ్డి, మైనింగ్ స్టాఫ్ ఇన్‌చార్జి తిరుపతిరాజు ఆధ్వర్యంలో నిరసనలు కొనసాగాయి. శ్రీరాంపూర్‌లో విప్లవ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. టీఎస్‌యూఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నీరటి రాజన్న, ఐఎఫ్‌టీయూ వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రహ్మానందం ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి ఆందోళన చేపట్టారు. మందమర్రి ఏరియాలోని కాసిపేట-1 ఇట్కంక్లెన్ గనిపై జేఏసీ నాయకులు, కార్మికులతో కలిసి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేశ్, పిట్ సెక్రటరీ మీనుగు లక్ష్మీనారాయ ణ, ఐఎన్టీయూసీ మందమర్రి ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య, సెంట్రల్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ బన్న లక్ష్మన్ దాస్, సీఐటీ యూ సెంట్రల్ కమిటీ సెక్రెటరీ అల్లి రాజేందర్, టీబీజీకేఎస్ సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ బెల్లం అశోక్, అర్థమల్ల రాజేందర్, సోగాల కన్నయ్య, ఈదునూరి బాపు, బాణోత్ తిరుప తి, శ్రీకాంత్, రాజేశం, అశోక్, రంజిత్, సందీప్, శ్రీధర్, అబ్దుల్ రమేశ్, శ్రీనివాస్, సతీశ్, ప్రవీణ్ పాల్గొన్నారు. మందమర్రి ఏరియాలోని అన్ని గనులు, విభాగాలపై కార్మికులు, ఉద్యోగులు కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం జేఏసీ నాయకులు అన్ని గనులు, విభాగాల అధికారులకు వినతి పత్రాలను సమర్పించారు. టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, నాయకులు వీరారెడ్డి, మధుసూదన్ రెడ్డి, శివ నాయక్, ఏఐటీయుసీ బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, ఐఎన్‌టీయుసీ నాయకులు కాంపెల్లి సమ్మయ్య, దేవి భూమయ్య, సీఐటీయూ నాయకులు వెంకటస్వామి, శ్రీధర్ పాల్గొన్నారు. బెల్లంపల్లి ఏరియాలో టీబీజీకేఎస్, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో బెల్లంపల్లి ఏరియా ఖైర్‌గూడ ఓసీపీలో నిరసనలు తెలిపి గని అధికారులకు వినతిపత్రం అందించారు. టీబీజీకేఎస్ బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజు శ్రీనివాసరావు, ఏరియా కార్యదర్శి మారిన వెంకటేశ్వర్లు, కేంద్ర కమిటీ నాయకులు మంగీలాల్, సమ్మయ్య, కిరణ్, శ్రీనివాస్, పిట్ కార్యదర్శి మెరుగు రమేశ్, నాయకులు బొంగు వెం కటేశ్, గాజవేణి శ్రీనివాస్, గణపతి, తిరుపతి, మొగిలి, శేషు, మారిన వెంకటేశ్వర్లు, ఓరం కిరణ్, భాస్కరచారి, నారాయణ, మాధవకృష్ణ ఉన్నారు.



### ప్రతిభ కనబరిచిన
## విద్యార్థులకు సన్మానం

**బెజ్జూర్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**

ఆసిఫాబాద్ జిల్లాలో జరిగినటువంటి జోనల్ స్థాయి క్రీడలలో బెజ్జూరు మండలంలోని సోమిని గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు.వారిలో పదవ తరగతి విద్యార్థులు. వడాయి విగ్నేష్ సీనియర్ విభాగంలో 400 మీటర్ల పరుగు పందెంలో జిల్లా స్థాయి మొదటి బాహుమతి సాధించాడు. 200 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ బహుమతి జూనియర్ విభాగంలో బండి అరుణ్, 400 మీటర్ల పరుగు పందెంలో మొదటి బహుమతి, జూనియర్ విభాగంలో కొట్రంగి మహేష్ బాబు 100 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ బహుమతి సాధించారు. వాలీబాల్ జూనియర్ విభాగంలో సాయి కుమార్, అజయ్‌లు రాష్ట్ర స్థాయిలో సెలెక్ట్ కావడం జరిగిందని ప్రధానోపాధ్యాయుడు బిక్షమయ్య తెలిపారు. విద్యార్థులను ఉపాధ్యాయ సిబ్బందితో కలిసి సన్మానించి విద్యార్థులను ఉపాధ్యాయ సిబ్బందితో కలిసి సన్మానించి, అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ల అరెస్టు



**రెబ్బెన, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**

మంగళవారం రెబ్బెన మండలం నంబాల గ్రామంలో పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు రెబ్బెన పోలీసులు దాడి చేశారు. ఎస్ఐ వెంకటకృష్ణ నేతృత్వంలో జరిగిన ఈ దాడిలో పాగిడి మీనాజీ, పాగిడి మల్లయ్య, పూదరి భీమయ్య, దుర్గం సాయి కుమార్ అనే నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుండి రూ.1,500 నగదు, పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నారు. కామెర మల్లయ్య అనే వ్యక్తి పోలీసులను గమనించి పారిపోయాడు. ఈ ఐదుగురిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు రెబ్బెన పోలీసులు తెలిపారు.

### హత్య కేసులో
## నిందితుడికి జీవిత ఖైదు

**ఆసిఫాబాద్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**

ఓ హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు శిక్ష విధిస్తూ ఆదిలాబాద్ ఎస్సీ ఎస్టీ కోర్టు ప్రధాన న్యాయమూర్తి కుమార్ వివేక్ మంగళవారం తీర్పు ఇచ్చారు. ఎస్పీ నితిక పంత్ తెలిపిన వివరాల ప్రకారం 2019లో సిర్పూర్ (టి) పరిధిలో రైల్వే బ్రిడ్జి నిర్మాణ నిమిత్తం. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఓం ప్రకాష్ తన గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులను తీసుకువచ్చాడు. పని చేస్తూ నాలుగు నెలలు గడవగా. ఓం ప్రకాష్ కు.. బిడ్డుకు మధ్య వేతనాల విషయంలో గొడవ రావడంతో ఓం ప్రకాష్ అక్కడే ఉన్న కత్తితో బిర్జును చాతిలో పొడిచాడు. తోటి వారి సహాయంతో బిర్డు ను ఆసుపత్రికి తీసుకువెళ్లగా అతను మరణించాడు. పోలీసులు అతనిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా నేరం రుజువు కావడంతో ఎస్సీ ఎస్టీ ప్రత్యేక కోర్టు నిందితుడు ఓం ప్రకాష్ కు జీవిత ఖైదుతో పాటు పదివేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చింది. బాధితుడికి న్యాయం జరిగేలా కృషిచేసిన పోలిస్ అధికారులను జిల్లా ఎస్పీ అభినందించారు.

# కేంద్రం నిధులతోనే గ్రామాల అభివృద్ధి



### బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్‌గౌడ్

**లక్షెట్టిపేట, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**

కేంద్రం ఇచ్చిన నిధులతోనే గ్రామాలు అభివృద్ధి పథంలో ఉన్నాయని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అన్నారు. వచ్చే సర్పంచ్ ఎన్నికల దృశ్ట్యా పట్టణంలోని ఎస్‌ఆర్‌ఆర్ గార్డెన్స్‌లో మంగళవారం దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ మం డలాల బీజేపీ నాయకులతో కలిసి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు బీజేపీ సి ద్ధంగా ఉందన్నారు. సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్లలో బీసీలకు తీరని నష్టం జరిగిందని కాంగ్రెస్ పార్టీలో బీసీ మంత్రులు ఉండి రిజర్వేషన్లలో బీసీలను బిచ్చగాళ్లకంటే హీనంగా చూస్తూ రిజర్వేషన్లను కేటాయించారని మండి ప డ్డారు. సర్పంచ్ ఎన్నికల్లో బీసీలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయం అన్నారు. అనంతరం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ మా ట్లాడుతూ గ్రామాల్లో బీజేపీ అభ్యర్థులు గెలిస్తే కేంద్రం నుంచిఎక్కువ నిధు లు తీసుకువస్తూ గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చెందే దిశగా ఉంటుందన్న విషయం ప్రజల్లోకి తీసుకుపోవాలన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తానన్న కాంగ్రెస్ పార్టీ జిల్లాలో బీసీలకు కనీసం 8శాతం కూడా కల్పించలేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ముత్తె సత్తయ్య, నాయకులు కృష్ణమూర్తి, నరేష్‌చంద్, రమేష్ చంద్, వినేష్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కూలీల కొరత.. తెల్లబంగారం రైతుకు తప్పని తిప్పలు

**నేరడిగొండ, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**

పత్తి రైతును కూలీల కొరత వెంటాడుతున్నది. పంట చేతికొచ్చి నెల రోజులు కావస్తున్నా వర్షాలు, కూలీల కొరత వేధిస్తున్నది. ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలో ప్రధాన పంటలుగా పత్తి, సోయ, కంది సాగు చేస్తారు. పత్తిని 9346 మంది రైతులు 25,581 ఎకరాల్లో వేశారు. ఈ ఏడాది అకాల వర్షాలతో పత్తి, సోయా పంటలు దెబ్బతిన్నాయి. పత్తి పంట చేతికి రాగా.. పంటను ఏరేందుకు కూలీలు దొరకక అవస్థలు పడుతున్నారు. కూలీలకు కిలో పత్తిని ఏరడానికి రూ.10 నుంచి రూ.14లు డిమాండ్ చేస్తున్నారు. కూలీల రేట్లు అధికం కావడంతో ఆర్థికంగా భారమవుతున్నది. మహారాష్ట్ర కూలీలకు



అధిక కూలి చెల్లిస్తే తప్ప రావడం లేదు. దీంతో పత్తి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికితోడు పత్తిని మార్కెట్‌కు తీసుకెళ్తే సీసీఐ అధికారులు తేమ పేరిట కొర్రీలు పెడుతూ రైతులను అవస్థలకు గురి చేస్తున్నారు.



### 2వ బెటాలియన్ కమాండెంట్‌గా
## వెంకట్ రాములు బాధ్యతలు స్వీకరణ

**ఆదిలాబాద్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని యాపల్‌గూడ 2వ పోలీస్ బెటాలియన్ కమాండెంట్‌గా వెంకట్ రాములు బాధ్యతలు స్వీకరించారు. బెటాలియన్ ప్రస్తుత కమాండెంట్‌గా పని చేస్తున్న నీతిక పంత్ కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీగా బదిలీ అవ్వడంతో ఆమె స్థానంలో రాములు మంగళవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన కమాండెంట్‌కు సీనియర్ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. అటు దళాల శిక్షణ, క్రమ శిక్షణ, ప్రజా భద్రత మన ప్రాధాన్యత అని నూతన కమాండెంట్ రాములు పేర్కొన్నారు. బెటాలియన్ ప్రతిష్టను మరింతగా పెంచేలా సమిష్టిగా పనిచేద్దాం అని సూచించారు. ఇప్పటి వరకు పోలీసు శాఖలో పలు కీలక బాధ్యతలు నిర్వహిస్తూ తన అనుభవం, నాయకత్వం బెటాలియన్ అభివృద్ధికి, దళాల సామర్థ్య వృద్ధికి తోడ్పడుతుందన్నారు.





# ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా అధికారులు పనిచేయాలి

**ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

**ఇంద్రవెల్లి, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**

గ్రామాల అభివృద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మండలంలోని ముత్నూర్ గ్రామం నుండి కేస్లాపూర్ నాగోబా ఆలయంలో వరకు 15 కోట్ల వ్యయంతో నిర్మించ నున్న రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ భూమి పూజ చేశారు. అనంతరం కేస్లాపూర్ రైతు వేదిక భవనంలో ఏర్పాటు చేసిన రాయిసెంటర్ సార్‌మెడిలు,ఆయా గ్రామ పటేల్‌ల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఆయా రాయి సెంటర్ల వారీగా గ్రామాల్లో నెలకొన్న సమస్యల గురించి తెలుసుకున్నారు. తదనంతరం అక్కడ ఉన్న వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో సమస్యల పరిష్కారంపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.. కార్యక్రమంలో ఆయా రాయి సెంటర్ సర్మేడీలు, పటేళ్లు, డిడి జాదవ్ అంబాజీ, ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్, ఎంపీ డీవో జీవన్ రెడ్డి, ఐటీడీఏ ఈ ఈ తనాజీ, ఐటిడిఏ ఏఈ శివప్రసాద్, పిఆర్ ఏఈ, డిఈలు, గ్రామపంచాయతీ సెక్రెటరీలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో అంగన్‌వాడీల పాత్ర కీలకం






- ఐసీడీఎస్ నిర్వీర్యానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు
- సీఐటీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి ఏఆర్ సింధు
- జిల్లా కేంద్రంలో ఘనంగా సీఐటీయూ ఐదవ రాష్ట్ర మహాసభలు

**ఆదిలాబాద్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**

గ్రామీణ ప్రాంతాల్లో అంగన్ వాడీల కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందించి మాతశిశు మరణాలను తగ్గించడంలో కీలక పాత్ర పోశిస్తున్న ఐసీడీఎస్ వ్యవస్థను నిర్వీర్యం చేసేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని సీఐటీయూ అనుబంధ అంగన్ వాడీ యూనియన్ ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి ఏఆర్ సింధు ఆరోపించారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్అండ్ బీ విశ్రాంతి భవనం వద్ద తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఐదవ రాష్ట్ర మహాసభలను నిర్వహించారు.రెండు రోజుల పాటు జరిగే మహాసభల్లో భాగంగా తొలి రోజు మంగళవారం మున్నూరు కాపు సంఘ భవనం నుంచి ర్యాలీ నిర్వహించారు. ప్రధాన వీధుల గుండా సభ స్థలి వరకు ర్యాలీ కొనసాగింది. ఎర్ర జెండాలు చేత పట్టుకొని అంగన్ వాడీలు ఉత్సహంగా ర్యాలీ చేపట్టారు. అనంతరం సభా స్థలిలో జాతీయ, రాష్ట్ర నాయకులు అభివాదం చేసి అంగన్ వాడీలు ఎదుర్కొంటున్న సమస్యపై ప్రసంగించారు. ఈ సందర్భంగా అంగన్ వాడీ యూనియన్ ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి ఏఆర్ సింధు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో బలవర్ధకమైన ఆహారం అందించడానికి 1975లో ఐసీడీఎస్ ను ప్రారంభించారని, ఇటీవలే 50 సంవత్సరాలు సైతం పూర్తయ్యాయన్నారు. ఐసీడీఎస్‌ను బలోపేతం చేయాల్సిన ప్రధాని మోదీ తన నిర్ణయాలతో ఐసీడీఎస్ వ్యవస్థను నిర్వీర్యం చేసేల వ్యవహరిస్తున్నారని అన్నారు. ఐసీడీఎస్ వ్యవస్థను కాపాడటంతో పాటు అంగన్ వాడీల సమస్యల సాధనకు రాష్ట్ర మహాసభలు కేంద్ర బిందువుగా మారుతాయన్నారు.గడిచిన మూడేళ్ల కాలంలో సంఘం తరపున చేసిన పోరాటాలు, ప్రభుత్వ వ్యతిరేక నిర్ణయాలు, భవిష్యత్తు కార్యచరణ ప్రకటించడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలోనే ఫిబ్రవరిలో జాతీయ మహాసభలు పుణే కేంద్రంగా జరుగుతాయని, అక్కడి నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులు సాయిబాబా, భాస్కర్, సచిన్, సునిత, జయలక్ష్మి, మల్లేష్, కిరణ్, బండారు రవి కుమార్, బండి దత్తాత్రి, వెంకటమ్మ, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.



# కన్నుల పండువగా రోథత్సవం

**రథానికి పోలీసులు పూజలు చేయడం ఇక్కడి ఆనవాయితీ..**

**రథోత్సవంలో పాల్గొన్న ఎస్పీ మహాజన్**

**ఆదిలాబాద్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్‌లోని ప్రాచీన శ్రీ రామచంద్ర గోపాలకృష్ణ మఠం రథంకు పోలీసులు పూజలు చేయడం ఆదిలాబాద్‌లో ఆనవాయితీగా వస్తుంది. మఠం నుండి ప్రారంభమైన రథోత్సవం శోభాయాత్ర వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వరకు కొనసాగుతోంది. పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న వెంటనే వన్ టౌన్ మహిళ పోలీసులు మంగళహారతులతో వచ్చి రథానికి పూజలు నిర్వహించడం గత కొన్నిల్లుగా వస్తున్న ఆచారం. నేపథ్యంలోనే ఈసారి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ రథోత్సవంలో పాల్గొన్నారు. రథానికి మఠాధిపతి యోగానంద స్వామితో కలిసి ఎస్పీ ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం భక్తులతో కలిపి రథోత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# మున్సిపల్ ఆర్‌డీ ఆకస్మిక పర్యటన

**ఆదిలాబాద్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**



మున్సిపల్ శాఖ హైదరాబాద్ జోన్ రీజినల్ డైరెక్టర్ శ్రీనివాసరావు మంగళవారం ఆదిలాబాద్ మున్సిపల్ పరిధిలో ఆకస్మికంగా పర్యటించడం చర్చనీయాంశంగా మారింది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అమృత్-2 కింద చేపట్టిన తాగునీటి ట్యాంకుల నిర్మాణాల ప్రగతి పరిశీలన కోసం ఆయనను మున్సిపల్ ప్రత్యేకాధికారిగా ప్రభుత్వం జిల్లాకు నియమించింది. ఈ క్రమంలో జిల్లా కేంద్రానికి చేరుకున్న ఆయన పలు ప్రాంతాల్లో పర్యటించారు. పట్టణంలో చేపట్టిన ట్యాంకుల నిర్మాణాల ప్రగతి నత్తనడకన సాగుతుంది. కనీసం బెస్మెంట్ స్థాయికి కూడా అవి చేరని పరిస్థితి. అలాగే బల్దియా డంపింగ్ యార్డ్ నిర్వహణ సైతం అస్తవ్యస్తంగా మారింది. గత జూన్ నుంచి బయోమైనింగ్ ప్రక్రియ నిలిచిపోయింది. బల్దియా, పబ్లిక్ హెల్త్ అధికారుల వైఫల్యం బయటపడే అవకాశముందనే ఉద్దేశంతో ఆర్డీ వచ్చిన విషయాన్ని బల్దియా అధికారులు బయటకు రాకుండా జాగ్రత్తపడినట్లుగా తెలుస్తోంది. డంపింగ్ యార్డును పరిశీలించారు. వాటి ప్రగతిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ట్లుగా తెలుస్తోంది. మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమావేశమై ఆయా పనుల వివరాలపై ఆరా తీశారు. ఆయన వెంట పబ్లిక్ హెల్త్ ఈఈ గంగాధర్, మున్సిపల్ కమిషనర్ సీవీఎన్. రాజు తదితరులున్నారు.

విలేకరులు కావలెను

ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

తెలుగులో తప్పులు లేకుండా రాయగలిగి సామాజిక స్పృహతో స్పందించే ఉత్సహం, అవినీతి, అక్రమాలు వెలికితీసే ధైర్యం, ప్రశ్నించే తత్వం ప్రజా సమస్యలను వెలికితీసి పాత్రికేయ వృత్తిలో రాణించాలనే ఆసక్తి మీలో ఉందా.. ఆ అవకాశాన్ని ప్రభాత సమాచారం దినపత్రిక కల్పిస్తుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాలోని మండల కేంద్రాల్లో, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో విలేకరులుగా పనిచేసేందుకు ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.

సయ్యద్ కరీం, ఎడిటర్ - ప్రభాత సమాచారం తెలుగు దినపత్రిక

9440977660, 9110718194

PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

**చింతలమానేపల్లి తహసీల్**

# కార్యాలయంలో ఏసీబీ కలకలం!

**చింతలమానేపల్లి, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**



చింతలమానేపల్లి తహసీల్దార్ కార్యాల యానికి మంగళవారం ఏసీబీ అధికా రులు వచ్చారన్న విషయం కలకలం రేపింది. సాయంత్రం అధికారులు వచ్చినట్లు సోషల్ మీడియాలో ఓ మెస్సేజ్ వైరల్ అయ్యింది. బెజ్జూర్ మండలానికి చెందిన వారికి 10 గుంటలు విరాసత్ చేసే విషయమై ఇద్దరు కార్యాలయ సిబ్బంది సుమారు రూ.50 వేల లంచం డిమాండ్ చేయగా, వారు ఏసీబీ అధికారులను ఆశ్రయించారన్నది దాని సారాంశం. సిబ్బంది తృటిలో తప్పించుకున్నారన్న వార్తలు స్థానికంగా చర్చనీయాంశమయ్యాయి. తహసీల్దార్ వెంకటేశ్వర్‌ను ఫోన్‌లో సంప్రదించగా.. అలాంటిదేదీ తన దృష్టికి రాలేదని తెలిపారు. సోషల్ మీడియాలో మాత్రం ప్రచారం జరుగుతున్నట్లు తెలిసిందని వెల్లడించారు.

**ఈ ప్రిన్సిపాల్ మాకొద్దంటూ**

# రోడ్డెక్కిన విద్యార్థులు

- చంపేస్తానంటూ బెదిరిస్తున్నారని విద్యార్థులు ఆరోపణ
- స్టేషన్‌కు తరలించి కౌన్సిలింగ్ ఇచ్చిన పోలీసులు

**ఇచ్చోడ, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**

ఈ ప్రిన్సిపాల్ మాకొద్దు అంటూ ఇచ్చోడ మండల కేంద్రంలో విద్యార్థులు ఆందోళనకు దిగారు. ప్రిన్సిపాల్ వేధింపులు తాళలేక విద్యార్థులు రోడ్డెక్కారు. మంగళవారం మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాలలో విద్యార్థులు తమను ప్రిన్సిపాల్ వేదిస్తున్నాడంటు వసతి గృహంను విడిచి ప్రధాన రోడ్డుపై పరుగులు తీశారు. స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద రోడ్డు పై పడుకుని నిరసన తెలిపారు. ప్రిన్సిపాల్ తరచు వేధించడంతో పాటు చంపేస్తానంటూ బెదిరు స్తున్నాడని ఆరోపిస్తున్న విద్యార్థులు. దీంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు నిరసన తెలుపుతున్న విద్యార్థుల ను సముదాయించి, పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సీఐ రాజు విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారికి కౌన్సిలింగ్ ఇచ్చి పాఠశాలకు పంపించారు.

